నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తెలంగాణకు హరితహారం

హైదరాబాద్ శనివారం 27-6-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 286 పేజీలు: 4 వెల: రూ.1/-

భవిష్యత్ తరాల కోసమే హరితహారం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిందే
తెలంగాణ కోటి ఎకరాల మాగాణం కావాలన్నదే కెసిఆర్ లక్ష్యం
స్పీకర్ పోచారంతో కలసి మొక్కలు నాటిన మంత్రి కెటిఆర్

రాజన్న సిరిసిల్ల,జూన్26(ఆర్ఎన్ఎ): భవిష్యత్ తరాల కోసమే హరితహారం చేపట్టినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. అందుకు మనమంతా మొక్కలు నాటి హరితహారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా ఆవునూరులో స్పీకర్ పోచారం ఎనివాసరెడ్డితో కలసి మంత్రి కేటీఆర్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూసీఎం కేసీఆర్ సంకల్పాన్ని నెరవేర్చుదామని పిలుపునిచ్చారు. రైతును రాజుగా మార్చాలని... వ్యవసాయాన్ని పండగలా చేయాలని సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. 54.22లక్షల మందికి రూ.7వేల కోట్ల రైతుబంధు అందించారని మంత్రి కొనియాడారు. రాష్ట్రంలోని వాగులు, చెరువులు, నదులు, కుంటల పక్కన విరివిగా మొక్కలు నాటాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆవునూరు-వెంకటాపూర్ దగ్గర మానేరు వాగులో హరితహారంలో భాగంగా వీరు మొక్కలు నాటారు.

హరితహారం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతోందన్నారు. రాజన్న సిరిసిల్లలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు కోటి 40 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. సిరిసిల్లలో 19.85 శాతం అడవులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అడవులు 33 శాతానికి పెంచాలన్నదే సీఎం కేసీఆర్ ఆలోచన అన్నారు. సీఎం ఆలోచన మేరకు రాష్ట్రంలో అడవులను పెంచాలన్నారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కావాలన్నదే సీఎం కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. నర్మాల నుంచి మానేరు వాగు నీటితో కళకళలాడుతోందన్నారు. ఎగువ మానేరు నుంచి మధ్యమానేరు వరకు 11 చెక్‌డ్యాంలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. కరోనాతో ప్రపంచమంతా అతలాకుతలం అవుతోంది. అయినా సంక్షోభంలోనూ ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా ఆగలేదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు రైతుబంధు అందజేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా చేయాలని సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కోనుగోలు చేసినట్లు చెప్పారు. తెలంగాణ దేశానికి ధాన్యాగారంగా మారిందని ఎఫ్‌సీఐ సైతం ప్రశంసించిందన్నారు. స్పీకర్ పోచారం రైతు అని, ఆయన ఎంతగా రైతు కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

హరితహారంలో భాగంగా సిరిసిల్ల జిల్లా ఆవునూరులో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డితో కలసి మొక్కలు నాటిన మంత్రి కేటీఆర్

దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి

హరితహారం గొప్ప కార్యక్రమం
సిరిసిల్ల పర్యటనలో స్పీకర్ పోచారం

రాజన్నసిరిసిల్ల,జూన్26(ఆర్ఎన్ఎ): దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప పనులు రాష్ట్ర సీఎం కేసీఆర్ చేస్తున్నారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతు సంఓఏమం కోసం చేపట్టిన పనులు గతంలో ఎప్పుడూ ఎక్కడా జరగలేదన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి మహా కార్యక్రమాలు చూడ లేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరో విడత హరితహారం కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్‌తో కలిసి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో ప్రారంభించారు. ఆవునూరు-వెంకటాపూర్ దగ్గర మానేరు వాగులో హరితహారంలో భాగంగా స్పీకర్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని మాట్లాడారు. హరితహారం చాలా గొప్ప కార్యక్రమం అంటూ ఇది దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మానవ మనుగడకు చెట్లు అతి ముఖ్యమైనవి తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఇంటి ముందు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి లాంటి ఎన్నో గొప్ప పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతుబంధు ప్రపంచంలోనే అద్భుత పథకంగా గుర్తింపు పొందిందని స్పీకర్ పేర్కొన్నారు

ఉత్సాహంగా సాగుతున్న హరితహారం

-నర్సరీల్లో ఉచిత పంపిణీకి మొక్కలు

కుమ్రంభీం ఆసిఫాబాద్, జూన్26 (ఆర్ఎన్ఎ): హరితహారంలో భాగంగా జిల్లాలో ఐదు విడుతల్లో సుమారు 4 కోట్ల మొక్కలు నాటగా, ఆరో విడుతలో 65 లక్షల మొక్కలు నాటాలని యంత్రాంగం నిర్ణయించి ంది. 15 మండలాల పరిధిలోని 334 గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో 72.80 లక్షల మొక్కలను సిద్ధం చేశారు. గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా నాటేందుకు అధికారులు ఏర్పాట్లు చేయగా జోరుగా మొదలయ్యింది. ఇప్పటికే వానలు పడడంతో మొక్కలునాటేందుకు అనువుగా గుంతలు తీశారు. ఖాళీ స్థలాలు, కాలనీలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలు, వైకుంఠ ధామాలు, చెరువు గట్లు, అటవీ ప్రాంతం, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 47 లక్షలు, అటవీశాఖ ఆధ్వర్యంలో 15 లక్షలు, సింగరేణి ద్వారా 2 లక్షలు, ఎక్సైజ్, ఇతర శాఖల ద్వారా లక్ష మొక్కలు నాటనున్నారు.

చరిత్రలో నేటినిజం

తం॥ వందనములటాలు గాలుచెద-
వందల రచనలను జేసి - బాష్పాయు మునకొ
నందమధిమ్మును గట్టుచు
వందేమాతరమ్ము నిడిన బంకించాబున్ !!

(జూన్ 27 బంకించంద్ర ఛటర్జీ జయంతి...) -రాధశ్రీ



సెల్: 9494481210

బేగంబజార్‌లోనూ వ్యాపారాలు బంద్

మర్చంట్స్ అసోసియేషన్ నిర్ణయం

హైదరాబాద్,జూన్25(ఆర్ఎన్ఎ): నికింద్రాబాద్ వ్యాపారుల దారిలో బేగంబజార్ వ్యాపారులు కూడా బంద్‌కు సిద్ధం అయ్యారు. కరోనా కేసులు పెరగడంతో వ్యాపార లావాదేవీనలు 30 వరకు నిర్వహించరాదని నిర్ణయించారు. హైదరాబాద్కరోనా వైరస్ రోజు రోజుకు విజృంబిస్తునే వుంది. ముఖ్యంగా తెలంగాణలో ఈ వైరస్ తీవ్రత ఎక్కువగా వుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో నమోదైన కేసుల్లో ఇదే అత్యధికం. కొత్త కేసులతో కలిపి మొత్తం కేసులు 10వేలు దాటాయి. ఇప్పటి వరకు 4,361 మంది డిశ్చార్జ్ కాగా ప్రస్తుతం 5,855 యాక్టీవ్ కేసులున్నాయి. కేసుల పెరుగుదలతో సర్కార్ అప్రమత్తమయ్యింది. గచ్చిబౌలి టిమ్స్‌లో త్వరలోనే కరోనాకు చికిత్స ప్రారంభిస్తామని ప్రకటించింది. ఇప్పటికే ఆస్పత్రిలో అన్ని సిద్ధంగా ఉంచామని తెల్పింది. కొత్తగా నమోదువుతున్న కేసుల్లో అత్యధికంగా జీహెచ్ంఎంసీ పరిధిలోనివే. దీంతో బేగం బజార్ మర్చంట్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం 28 నుంచి వచ్చే ఆదివారం వరకు మూసి వేస్తున్నట్టు కిరాణా మర్చంట్ అసోసియేషన్ నిర్ణయ్యం తీసుకుంది.

24 గంటల్లో 17 వేలకు పైగా కేసులు నమోదు

న్యూఢిల్లీ,జూన్26(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి విశ్వరూపం ప్రదర్శిస్తోంది. టెస్టులు చేసే కొద్ది పాజిటివ్ కేసులు పెద్ద ఎత్తున బయటపడుతున్నాయి. గడచిన 24 గంటల్లో దేశంలో ఏకంగా 17 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య 15 వేలు దాటింది. శుక్రవారం ఉదయం వెల్లడైన గణాంకాల ప్రకారం గత 24 గంటల్లో రికార్డు స్థాయిలో 17,296 పాజిటివ్ కేసులు వచ్చాయి. తాజా కేసులతో కలిపి దేశ వ్యాప్తంగా 4,90,401 కొవిడ్-19 కేసులు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. కరోనా కారణంగా మరో 407 మంది ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 15,301కి పెరిగింది. కాగా గత వారం రోజుల నుంచి వరసగా 14 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదవుతుండడం గమనార్హం. కేవలం ఈ నెల 1 నుంచి 26 వరకు దాదాపు 3 లక్షల కేసులు నమోదయ్యాయంటే వైరస్ తీవ్రత అర్థంచేసుకోవచ్చు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 1,89,463 మంది కరోనా పేషెంట్లు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. ఇప్పటి వరకు 2,85,636 మంది కోలుకుని ఇళ్లకు వెళ్లారు. ఇప్పటి వరకు కోలుకున్నవారి శాతం 58.24గా ఉన్నట్టు ఓ అధికారి వెల్లడించారు. తాజా లెక్కలతో భారత్‌లో మొత్తం కరోనా కేసుల సంఖ్య 4,90,401కి చేరింది. వీరిలో కరోనా మహమ్మారితో పోరాడుతూ 2,85,637 మంది కోలుకొని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి కాగా.. 15,301 మంది మరణించారు. ప్రస్తుతం మనదేశంలో 1,89,463 యాక్టివ్ కరోనా కేసులున్నాయి.

కరోనా హాట్‌స్పాట్‌గా రాజధాని ఢిల్లీ

-మొత్తం వైరస్ కేసుల సంఖ్య 70,390కి చేరిక

న్యూఢిల్లీ,జూన్25(ఆర్ఎన్ఎ): దేశంలో ప్రస్తుతం కరోనా వ్యాప్తి కేంద్రంగా మారిన ఢిల్లీ.. వైరస్ కేసుల నమోదులో ముంబైని అధిగమించింది. ఢిల్లీ హాట్‌స్పాట్ కేంద్రంగా మారింది. రాజధాని కేంద్రంలో ఇలా కేసులు పెరగడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. మంగళవారం నుంచి బుధవారం వరకు రికార్డు స్థాయిలో కొత్తగా 3,947 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో గురువారం నాటికి మొత్తం వైరస్ కేసుల సంఖ్య 70,390కి చేరింది. మరోవైపు ఇప్పటి వరకు కరోనా కేసుల్లో అగ్రస్థానంలో ఉన్న ముంబైలో మొత్తం కేసుల సంఖ్య 69,528గా ఉన్నది. దీంతో ముంబైను అదిగమించి తొలి స్థానానికి ఢిల్లీ చేరింది. మే 29 నుంచి ఢిల్లీలో ప్రతి రోజు వెయ్యి మందికిపైగా కరోనా సోకుతున్నది. మే 31 నుంచి కరోనా వ్యాప్తి మూడు రెట్ల మేర పెరిగింది. జూన్ తొలి వారం తర్వాత ఢిల్లీలో కరోనా కేసుల నమోదు రేటు 5.25 శాతానికి చేరగా ముంబైలో 3 శాతం కంటే తక్కువగానే ఉన్నది. ఈ నేపథ్యంలో జూలై ఆరంభంలో కరోనా కేసుల సంఖ్యలో ముంబైని ఢిల్లీ దాటవచ్చని అంచనా వేశారు. అయితే గురువారం నాటికే ముంబైను దాటి ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కరోనా కేసులున్న నగరంగా ఢిల్లీ నిలిచింది. కరోనా వైరస్‌కు మూలమైన చైనాలోని వూహాన్‌లో నమోదైన మొత్తం కేసుల సంఖ్యను జూన్ 9న ముంబై దాటగా తాజాగా ఢిల్లీ కూడా దానిని అధిగమించినట్లయ్యింది.

చైనా సరిహద్దుల్లో తగ్గని ఉద్రిక్త పరిస్థితి

వైమానిక హెలికాప్టర్లతో గస్తీ

న్యూఢిల్లీ,జూన్26(ఆర్ఎన్ఎ): ఈస్టన్ లడఖ్‌లో ప్రస్తుతం ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న కారణంగా అక్కడ గస్తీ పెంచాలని సైన్యం నిర్ణయించింది. గాల్వన్ లోయలో జరిగిన సైనిక ఘర్షణ ఘటన తర్వాత పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో భారత వైమానిక దళానికి చెందిన యుద్ధ హెలికాప్టర్లు, విమానాలు గస్తీ నిర్వహిస్తున్నాయి. లేహ్‌లో సైనిక హెలికాప్టర్లు నిఘా పెడుతూ .. సార్టీలు నిర్వహిస్తున్నాయి. చైనాతో వాస్తవాధీన రేఖ వెంట ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం ఉన్న నేపథ్యంలో భారత వైమానిక దళం తన గస్తీని పెంచింది. శుక్రవారం ఉదయం చినూక్ హెలికాప్టర్లు పహారా కాశాయి.

లడన్ పరిస్థితిని వివరించేందుకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్.. ఆర్మీ చీఫ్ నరవాణెళి కలిశారు. లడఖ్‌లో ఉన్న పరిస్థితిపై వివరణ ఇచ్చారు. ఈస్టన్ లడఖ్‌లో రెండు రోజుల పాటు నరవాణెళి పర్యటించారు. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న ఫార్వర్డ్ ప్రాంతాలను ఆయన సందర్శించారు. రక్షణశాఖ మాజీ సహాయమంత్రి పల్లంరాజు.. చైనాతో నెలకొన్న ప్రతిష్టంభనపై తన అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. తమకు ఉన్న సమాచారం మేరకు.. దీప్‌సంగ్ ప్రాంతంలో చైనా సైనికులు సుమారు 18 కిలోమీటర్ల భూభాగాన్ని ఆక్రమించినట్లు ఆయన ఆరోపించారు. ఈ ప్రాంతాన్ని బాటిల్ నెక్ లేదా వై జంక్షన్ అంటారు. ఇది నిజంగా ప్రమాదకరమే అని మాజీ మంత్రి తెలిపారు.

వ్యాక్సిన్ వచ్చే వరకు భౌతికదూరం పాటించాల్సిందే

మాస్కు ధరించకుండా బయటకు పోరాదు
కరోనాపై పోరులో ప్రస్తుతానికి ఇదే మందు
ఆత్మస్థయిర్యంతో కరోనాపై పోరాడుదాం
యూపి ఆత్మనిర్భరత కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్ఈ/లక్నో,జూన్26(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌కు వాక్సిన్ వచ్చే అందరూ భౌతిక దూరం పాటిస్తూ.. మాస్క్ ధరించాలని మరోసారి దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించారు. కరోనా నుంచి బయటపడాలంటే ప్రస్తుతానికి అదొక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. భైతికదూరం పాటిస్తూ మాస్కు కట్టుకుని మసలుకోవాలని అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆత్మ నిర్భర్ ఉత్తర్ ప్రదేశ్ రోజ్‌గార్ అభియాన్ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, అధికారులు, వలస కార్మికులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు కరోనా వైరస్‌కు వాక్సిన్ రాలేదని, వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే అందరూ రెండడుగుల దూరాన్ని పాటించాలని ప్రధాని అన్నారు. మాస్క్‌లు ధరించాలి. కరోనా వైరస్‌ను ఎదుర్కోవడంలో యూపీ ప్రజలు తమ తెగవను చూపారు. విజయవంతంగా కోవిడ్‌ను ఎదుర్కోగలిగారు. ఈ సందర్భంగా ప్రధాని యూపీలోని 6 జిల్లాలోని గ్రామస్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కష్టం వచ్చిందని కృంగిపోకుండా ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని..దీనికి ప్రజలందరూ సహకరించాలని తద్వారా ఆర్థికంగా బలపడాలని ప్రజలకు ప్రధాని మోడీ సూచించారు. కష్టం వచ్చిన సమయంలో ప్రజలు సమన్వయంతో తిరగి బలపడేలా ఆత్మవిశ్వాసంతో పోరాడటంలో భారతీయులు ఎప్పుడు ముందుంటారని మోదీ తెలిపారు. కరోనాతో ప్రపంచ దేశాలన్నీ పోరాడుతున్నాయనీ.. ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రపంచం యుద్ధం చేస్తోందని.. కానీ మనిషి ఓడిపోవడానికి సిద్ధంగా లేదని ప్రధాని కష్టంనుంచి కోలుకుని మనిషి నిలబడతాడని అప్పుడు ఇటువంటి ఎన్ని కఠినవైరస్ లు వచ్చినా మనలని ఏమీ చేయలేవనీ ప్రతీ మనిషి పోరాటాన్ని అలవరచుకుని కష్టాల్ని జయించాలని సూచించారు. ఈ వైరస్ నుంచి మనం కాపాడుకుంటూనే ముందుకు వెళ్లాలని.. మనం మరింత దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్లాలని మోదీ ప్రజలను చైతన్యం చేశారు. మన సంకల్పం..



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆత్మనిర్భర్ ఉత్తర్ ప్రదేశ్ రోజ్‌గార్ అభియాన్ పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

ఈ సంక్షోభం కంటే చాలా గొప్పదన్నారు. 21వ శతాబ్దం భారతదేశానిదేన్నైనా సరే ఆత్మస్థైర్యం కలిగిన భారత్ ను ఏమీ చేయలేవనీ అన్నారు. ప్రస్తుతం దేశం కీలకమైన దశలో ఉందని, ఈ సంక్షోభం మనకు ఒక అవకాశంగా మారాలని ప్రధాని ఆకాంక్షించారు. కాగా..కరోనా వైరస్ కారణంగా కుదేలైన ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదడానికి ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ పేరిట రూ. 20 లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజ్‌ను ప్రధాని నరేంద్రమోడీ ప్రకటించిన విషయం తెలిసిందే. కరోనా నేపథ్యంలో పలు రాష్ట్రాల నుంచి సొంత గ్రామాలకు తిరిగి వచ్చిన వలస కార్మికులకు ఉపాధి కల్పించేందుకు గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్‌ను ప్రధాని మోదీ ఈ నెల 20న దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని 116 జిల్లాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పలు జిల్లాలకు చెందిన ఉపాధి కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ పథకంలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని 31 జిల్లాలకు చెందిన వలస కార్మికులకు 125 రోజులపాటు ఉపాధి కల్పిస్తారు.

అలాగే ప్రభుత్వ శాఖలకు చెందిన 25 కేటగిరి పనుల కోసం 1.25 కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రోజుకు 60 లక్షల మందికి పని కల్పిస్తారు. అలాగే 2.4 లక్షల పరిశ్రమలకు రూ.5,900 కోట్ల రుణాలు, 1.11 లక్షల చిన్న పరిశ్రమలను నెలకొల్పేందుకు రూ.3,226 కోట్ల నిధులను యూపీ ప్రభుత్వం అందించనున్నది. అలాగే విశ్వకర్మ శ్రామ్ సమ్మన్ యోజనకింద ఒక జిల్లాకు ఒక ఉత్పత్తి పథకం కింద 1.25 లక్షల మందికి ప్రైవేట్ నిర్మాణ కంపెనీల్లో నియామక పత్రాలతోపాటు 5 వేల మందికి సంబంధిత పరికరాలను అందజేస్తారు. దేశవ్యాప్తంగా 116 జిల్లాల్లో ఆత్మ నిర్భర్ రోజ్‌గార్ యోజన పథకాన్ని అమలు చేయనున్నారు. వలస కార్మికులకు 125 రోజుల పాటు ఉపాధి కల్పించనున్నారు. వలస కార్మికులు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో మాత్రమే ఈ పథకం అమలు చేస్తున్నారు. బీహార్‌లో అత్యధికంగా 32 జిల్లాల్లో గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ యోజన పథకం వర్తిస్తుంది. ఇక యూపీలో 31, మధ్యప్రదేశ్‌లో 24, రాజస్థాన్‌లో 22 జిల్లాలు ఉన్నాయి. పథకం ప్రారంభమైనందున అక్కడి వలస కార్మికులకు పని కల్పించనున్నారు.

మరోసారి లాక్‌డౌన్ ప్రసక్తే లేదు: కర్ణాటక సీఎం

బెంగళూరు,జూన్ 26: బెంగళూరులో మరోసారి లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్ప స్పష్టం చేశారు.

ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. బెంగళూరులో ఇప్పటికే పలు సమస్యాత్మక ప్రాంతాలను సీల్ చేసినందున ప్రత్యేకంగా నగరం అంతటా లాక్‌డౌన్ విధించాల్సిన అవసరం లేదని సీఎం భావిస్తున్నట్లు ప్రభుత్వం తన ప్రకటనలో వెల్లడించింది.

బెంగళూరులో కరోనా పరిస్థితిపై సమీక్షించేందుకు కర్ణాటక సీఎం యెడియూరప్ప ఈ ఉదయం రాష్ట్ర మంత్రులు, నగరానికి చెందిన ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ఎవరికి వారు తమ నియోజకవర్గ పరిధిలో కరోనా మహమ్మారిని కట్టడి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా యెడియూరప్ప సూచించారు. కరోనా బాధితులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఇప్పటికే సీల్ చేశామని, కొత్తగా లాక్‌డౌన్ అవసరం లేదని వారు అభిప్రాయపడ్డారు.

కాగా, మరోసారి లాక్‌డౌన్ వద్దనుకుంటే కరోనా మహమ్మారి కట్టడిలో ప్రభుత్వానికి సహకరించాలని కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్ప గురువారం ఒక ప్రకటనలో ఆ రా ప్రజలను హెచ్చరించారు. అందరూ విధిగా ముఖాలకు మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని కోరారు. ఆ ప్రకటన చేసిన మరునటి రోజే బెంగళూరులో మరోసారి లాక్‌డౌన్ విధించోమని యెడియూరప్ప ప్రకటించడం గమనార్హం.

అన్ని ప్రాంతాలను అనుసంధానం చేస్తూ రోడ్ల విస్తరణ : మేయర్ బొంతు రామ్మోహన్

హైదరాబాద్, జూన్ 26: నగరంలోని అన్ని ప్రాంతాలను అనుసంధానం చేస్తూ రోడ్ల విస్తరణ పనులు చేపట్టినట్లు మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. హరితహారంలో భాగాంగా నగరంలోని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం వద్ద మేయర్ నేడు మొక్కలు నాటారు. అనంతరం శేరిలింగంపల్లి జోన్‌లో లింక్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లింక్ రోడ్డు పనులు జులై నెలాఖరుకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే ఆమోదం లభించాక అండర్ బ్రిడ్జి పనులు చేపడతామన్నారు. నాలుగు ప్యాకేజీలుగా 44.63 కిలోమీటర్ల మేర 37 లింక్ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

మొక్కలు పెంచుకోవాల్సిన బాధ్యత మనదే !

నేటినిజం
శనివారం 27-6-2020

వృక్షోరక్షతి రక్షితః... మొక్కలను మనం రక్షించి కాపాడుకుంటేనే మంచి వాతావరణం కలిగిన భవిష్యత్‌ను మన పిల్లలకు అందించగలం. దీనిని విస్మరించిన మనం ఇంతకాలం అడవులనే కాకుండా కనిపించిన చెట్లను నరికి మన స్వార్థానికి వాడుకున్నాం. ఇప్పటి అవసరం తీరితే చాలన్న ధోరణితో సాగామే తప్ప రేపటితరం భవిష్యత్ ఎలా అన్నది ఆలోచన చేయలేదు. డబ్బులు కూడబెట్టడమే కాదు....పది మొక్కలను పెంచి..మన పిల్లలతో పెంచేలా మంచి అలవాట్లను నేర్పలేకపోయాం. అందుకే పర్యావరణ దెబ్బకు మన పరిసరాలు, ఇల్లూ వాకిలి అంతా కలుషితం అయ్యాయి. లేనిపోని కొత్త రోగాలు సంక్రమిస్తున్నాయి. వాతావరణ కాలుష్యం కారణంగా కరోనా లాంటి వైరస్‌లు పుట్టుకుని వస్తున్నాయి. మనకు పెద్దలు అందించిన సంస్కృతీ,సంప్రదాయ వారసత్వాలను పాటించకపోవడం వల్ల ఇవాళ స్వచ్ఛమైన గాలిని పీల్చలేకపోతున్నాం. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. మొక్కలు నాటాలన్న సిఎం కెసిఆర్ పిలుపునిస్తే ఇదేదో ఆయన కార్యక్రమంగా భావించి చేతులు ముడుచుకుని కూర్చోవడం సరికాదు. కెసిఆర్ ఒక్కడే స్వచ్ఛమైన గాలి పీల్చడని గుర్తుంచుకోవాలి. కార్యక్రమం ఏదైనా ప్రజలు తమదిగా భావించి ముందుకు నడిస్తేనే మన సమాజం బాగుంటుంది. చెట్టంటే అమ్మతో సమానం. అడగకుండానే అన్నీ ఇస్తుంది. పుట్టుక నుంచి చావుదాకా కల్పతరువై నిలుస్తుంది. జీవకోటికి ప్రాణవాయువును ఇచ్చి, ఆయువు నిలుపుతుంది. పర్యావరణాన్ని పరిరక్షిస్తుంది. సకాలంలో వానలు కురిపించి కరువు కాటకాలు లేకుండా చూస్తుంది. సమస్త మానవాళికి మనుగడనిస్తున్నది. నేలపై మొలకెత్తిన మరుక్షణం నుంచి బతికున్నంత కాలం అది తోడై నిలుస్తుందని గుర్తించాలి. మనం వదిలే కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చి, ప్రాణాధారమైన ఆక్సిజన్ అందిస్తుంది. రాలిన ఆకులతో సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది.

పంట భూములను సారవంతం చేస్తున్నది. ఆకై, కాయై, పండై ఆకలి తీరుస్తుంది. కలకాలం చల్లని నీడనిస్తుంది. చివరకు చెట్టు మోడువారినా కలప అవుతుంది. ఇలా మానవాళికే కాదు, సమస్త జీవరాశులకు బతుకునిస్తున్నది.

వన్య ప్రాణులు, పక్షులకు ఆవాసమై, ఆట స్థలమై ఉల్లాసపరుస్తున్నది. చెట్టు తల్లిలాంటిదని చెబుతున్న మనం ఎందుకు ఓ మొక్కను నాటలేకపోతున్నామో ఆత్మపరిశీలన చేసుకోవాలి. కనీసం ఒక్కటంటే ఒక్క మొక్కయినా నాటి మన రుణం తీర్చుకోవాలి. అందుకే మనమంతా వనమహోద్యమానికి కదలాల్సి ఉంది. ఇది ప్రభుత్వం చేపట్టిన సందర్భంగా మాత్రమే చేయరాదు. ఇది నిరంతర ప్రక్రియ. ప్రతిరోజూ వన మహోత్సవం చేయాలి. పిల్లలతో చేయించాలి. మొక్కలు నాటించి వాటిని పెరిగేలా చేయాలి. ప్రధానంగా పట్టణాల్లో కనీసం కుండీల్లో అయినా కొన్ని మొక్కలు నర్సరీలను పెంచి కావాల్సిన మొక్కలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఊళ్లో కావాల్సినంత స్థలం ఉంది. ఎక్కడపడితే అక్కడ ఓ మొక్క నాటుకుంటూ పోతే వచ్చే ఆనందమే వేరు. ఇక గతంతో పోలిస్తే కెసిఆర్ సిఎం అయ్యాక హరితహారం కోసం చేస్తున్న శ్రమ అంతాఇంతా కాదు. సర్పంచ్‌లకు బాధ్యతలతో పాటు నిధులను కూడా అందచేసారు. కొత్త పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 85 శాతం మొక్కలు బతికించుకోవాలన్న నిబంధన మేరకు ప్రతి పంచాయితీకి ట్రాక్టర్లు, ట్యాంకర్లను మంజూరు చేశారు.

కొద్ది రోజుల నుంచి వర్షాలు అనుకూలిస్తుండడంతో హరితహారం కార్యక్రమం నిర్వహించేందుకు వాతావరణం కూడా అనుకూలంగా మారింది. చెట్టంటేనే ప్రకృతి. గుట్టలూ పుట్టలే కాదు ప్లలెయినా, పట్టణమైనా ఎక్కడ వృక్షాలున్నా అందమే. అందుకే పచ్చగా పరుచుకున్న వనాలను చూస్తే అందరికీ ఆహ్లాదమే. ఇక ఉద్యానవనాల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. రంగురంగుల పూల మొక్కలు, అరుదైన వృక్షజాతులతో కనువిందు చేస్తాయి. ఒత్తిడి నుంచి సేద తీరేందుకు వచ్చిన ప్రజలకు అవి ఎంతో ఉల్లాసాన్నిస్తాయి. పచ్చని దారులు కూడా ఆకట్టుకుంటాయి. ఇక నందన వనాలుగా మారిన ఇండ్లకు, మొక్కలు, హరిత శోభతెస్తాయి. పెంచడం అలవాటు చేసుకోవాలి. హరితహారంలో భాగస్వాములం కావడం ద్వారా ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం.. సంరక్షిద్దాం. అన్న ప్రతినితో ముందుకు సాగాల్సిన బాధ్యతను గుర్తించాలి. ఊరూరా పచ్చని మొక్కల మధ్య కాసేపు గడిపితే అలసట హుష్‌కాకి అవుతుంది. కాంక్రీట్ జంగల్లో ఇరుకిరుకు ఇండ్లు, అపార్ట్‌మెంట్లలోనూ బోన్సాయ్ లాంటి చిన్న చిన్న మొక్కలు పెంచుకొని సేదతీరవచ్చు. పట్టణాల్లో ఉన్న వారు ఇలా మొక్కలు పెంచే బాధ్యత తీసుకోవాలి. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఆరోవిడత కార్యక్రమాన్ని గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో సిఎం కెసిఆర్ ప్రారంభించారు. మొక్కల ఆవశ్యయకతనుమరోమారు ప్రజలకు వెల్లడించారు. ఎవరికి వారు తమ బాధ్యతను నిర్వహించాలన్న సందేశం ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలో అధికారపగ్గాలు చేపట్టిన కెసిఆర్ అడవుల శాతాన్ని పెంచేందుకు నడుం బిగించి అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణతో హరితహారం చేపట్టారు. తెలంగాణకు హరితహారం పేరిట ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఐదువిడతలుగా చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఆరోవిడతలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఏటా జూన్ లేదా జూలైలో కోట్లాది మొక్కలు నాటుతున్నారు. నాటడమే కాదు, అదే స్థాయిలో మొక్కలను సంరక్షిస్తున్నారు. ఇప్పటికే ఐదు విడుతలుగా నిర్వహించిన కార్యక్రమాల ఫలితాలను చూస్తున్నాం. ఇంతటి బృహత్తర కార్యక్రమంలో ప్రజలుగా మనం ఏ మేరకు స్పందిస్తున్నామో ఎవనరికి వారు ఆలోచన చేసుకోవాలి. సమజాం పట్ల బాధ్యతగా ఉంటున్నామా లేదా అన్నది ఆలోచించాలి. ప్రభుత్వం అందించే పెన్షన్లు, బియ్యం, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను అందుకోవడమే కాదు..ఓ మొక్కను పెంచి ఈ సమాజానికి ఇవ్వాలన్న ప్రతిన కూడా తీసుకోవాలి.అప్పుడే మన పిల్లలకు మంచి వాతావరణం కలిగిన సమాజాన్ని ఇచ్చిన వారం అవుతాం.

మియావాకి పద్ధతిలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం

-హరితహారంలో జోరుగా సాగుతున్న కార్యక్రమం

మంచిర్యాల,జూన్26(ఆర్ఎన్ఎ): మంచిర్యాల జిల్లాలో హరితహారం కార్యక్రమం జోరుగా సాగుతోంది. జపాన్ తరహాలో మియావాకి పద్ధతిలో చిట్టడవులు పెంచడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటి సంరక్షిస్తే ఫలితం ఉంటుందని భావిస్తున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ కోవ లక్ష్మి సహా ఎమ్మెల్యేలు అంతా కలసి ముందుకు సాగుతున్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామస్తాయిలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా 311 గ్రామ పంచాయతీలు ఉండగా, 341 నర్సరీల్లో సుమారు 76.60 లక్షల మొక్కలు సిద్ధం చేశారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 52.37 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 34 లక్షలు, అటవీశాఖ ద్వారా 8 లక్షలు, సింగరేణి ఆధ్వర్యంలో 4 లక్షల మొక్కలు, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 50 వేలు, మంచిర్యాల సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో 25 వేలు, మిగతా శాఖల ఆధ్వర్యంలోనూ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక ఏడు మున్సిపాలిటీల్లో 8 లక్షల మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించారు. జిల్లా వ్యాప్తంగా నాటే మొక్కల్లో కచ్చితంగా 85 శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకోనున్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రభుత్వం ఈ నిబంధన అమలు చేస్తున్నది. ఇందుకోసం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు, ట్యాంకర్లు మంజూరు చేసింది. ఈ ట్యాంకర్‌తో ఏడాది పొడవునా మొక్కలకు నీటి సరఫరా అయ్యేలా చేస్తున్నారు. మొక్కలకు నీరు పోయడం, సంరక్షించేందుకు వాచర్లను కూడా పెట్టారు. నర్సరీల నుంచి మొక్కలను సరఫరా చేస్తుండగా, అడవులు, జాతీయ రహదారులు, గ్రామ పంచాయతీలు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, ఖాళీ స్థలాల్లో నాటేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నేచర్ పార్కు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అదే సమయంలో ఈ ఏడాది జిల్లాలో లక్ష వరకు చింత మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించారు. కవ్వాల్ రిజర్వ్ ఫారెస్టులో అటవీ శాఖ నర్సరీతో పాటు, ఎన్ఆర్ఈజీఎస్ నర్సరీల నుంచి చింత మొక్కలను సరఫరా చేస్తున్నారు.

అన్నివర్గాల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

-మొక్కలు నాటిపచ్చదనానికి దోహదపడాలి: ఎమ్మెల్యే

జనగామ,జూన్26(ఆర్ఎన్ఎ): భావితరాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా హరితహారం కొనసాగిస్తున్నారని, సిఎం కెఇసార్ పిలుపు మేరకు అంతా ఇందులో పాల్గొనాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే కులవృత్తులు కుటుంబాలు సంపన్నులుగా ఎదగాలనే లక్ష్యంతో కోట్లు ఖర్చు చేసి గొర్రెలు, రుణాలు అందిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. రైతులకు వచ్చే సంవత్సరం పంటలకు పెట్టుబడి అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా పెట్టుబడిని ఆన్‌లైన్‌లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 40 లక్షల మందికి ఆసరా, జీవనభృతి, గీతా కార్మికులకు ఫింఛన్లు అందిస్తుందని అన్నారు. రైతు ఆత్మహత్యల నివారణతో పాటు, కర్షకుల కుటుంబాల్లో వెలుగులు నింపి భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి, ఖరీఫ్‌లో కలిపి రైతుకు ఎకరానికి రూ.8 వేలు అందించనుందని అన్నారు. ఇప్పటికే ఎకరాకు నాలుగువేలు అందించి చిత్తశుద్ధిని చాటుకున్నామని అన్నారు. అన్ని కులాలకు సంబంధించిన గురుకులాలు ఏర్పాటుచేసి ఆంగ్లమాధ్యమంలో నాణ్యమైన విద్య అందించటానికి కెసిఆర్ సర్కార్ శ్రీకారం చుట్టిందని రాజయ్య అన్నారు. మైనార్టీ గురుకుల విద్యాలయాల ఏర్పాటుతో ఆ వర్గాలకు ప్రభుత్వ విద్యను చేరువ చేశామని అన్నారు. వివిధ ప్ఆరంతాల్లో ఆయన శుక్రవారం మొక్కలు నాటారు. ప్రజలు కూడా ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మొక్కలు,చిట్టడవుల పెంపకంలో

కరీంనగర్ పోలీసుల అంకితభావం అమూల్యమైనది

-రాష్ట్ర అటవిశాఖ ప్రిన్సిపల్‌చీఫ్,కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ శోభ

కరీంనగర్, జూన్ 26:మొక్కలునాడటం, చిట్టడవులపెంపకంలో రాష్ట్రానికే స్ఫూర్తిని ఇచ్చేవిధంగా నిలవడం, అడవులకు నియలంగా మారుస్తున్న కరీంనగర్ పోలీసుల అంకితభావం అమూల్యమైనదని రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్‌చీఫ్, కన్జర్వేటర్ ఆఫ్ పారెస్ట్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ శోభ అన్నారు. మొక్కల పెంపకంలో భాగంగా నాటడం, పెరిగేందుకు తీసుకుంటున్న వివిధ రకాల సంరక్షణ చర్యలను అభినందించారు.

కరీంనగర్‌లోని సిటి పోలీస్ శిక్షణ కేంద్రం(సిపిటిసి)లో మియావాకిపద్ధతిలో చిట్టడవులను ఒక ఎకరం విస్తీర్ణంలో 12,500మొక్కలను నాటివాటిని సంరక్షించడం, హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా నిలిచిన తీరును రాష్ట్ర అటవిశాఖ ప్రిన్సిపల్ చీఫ్, కన్జర్వేటర్ ఆఫ్ పారెస్ట్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ శోభ శుక్రవారంనాడు సందర్శించారు. ఈ సందర్భంగా అమె మియావాకిపద్ధతిలో చిట్టడవుల పెంపకం, హరితహారంలో నాటిన మొక్కలు నేడు మహావృక్షాలుగా అవతరించడంలాంటి దృశ్యాలను తిలకించి ఆశ్చర్యకితులయ్యారు. మియావాకి పద్ధతిలో మొక్కల పెంపకానికి తీసుకున్న చర్యలు మొక్కలు నాటిన నుండి నేటి వరకు వాటి ఎదుగుదలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటోఎగ్జిబిషన్‌లోని వివిధ దృశ్యాలను చూపిస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి వివరించారు. మియావాక పద్ధతిలో ఎదిగిన చిట్టడవుల ప్రాంతం, హరితహారంలో భాగంగా నాడునాటిన మొక్కలు నేడు మహావృక్షాలు అవతరించిన తీరును, తీసుకుంటున్న చర్యలను ఆసక్తిగా అడిగితెలుసుకున్నారు. తాను ఇకనుండి రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా కరీంనగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎదిగిన మొక్కల గురించి, వారి అంకితభావం గురించి తెలియజేయడంతోపాటు రాష్ట్రముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌కు వివరిస్తానని చెప్పారు. ఈ మొక్కల పెంపకం కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల అంకితభావం, ఇష్టంతోకష్టపడి,కసిగా తీసుకున్న చర్యలకు నిలువెత్తు నిదర్శనలని అభినందనజల్లు కురిపించారు. నేడు రాష్ట్రంలో అడవులుఉన్నాయని చెప్పుకుంటున్న ప్రాంతాలను మించి కరీంనగర్‌లో పోలీసులు మొక్కలు నాటేందుకు ఆసక్తిచూపడంతోపాటు వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు అన్నివర్గాల ప్రజలు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, రాబోవురోజుల్లో కరీంనగర్ కమిషనరేట్‌లోని పోలీసుల ఆధ్వర్యంలో పెంచబడుతున్న మొక్కలు,చిట్టడవులు అధ్యయన కేంద్రాలుగా నిలువనున్నాయని తెలిపారు.

రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాబోవుకాలంలో వనాలకు చిరునామాగా కరీంనగర్ నిలువనున్నదన్నారు. వాతావరణంలో సమతుల్యతోలోపించడం వల్లనే వివిధరకాల మార్పులు సంభవిస్తున్నాయని, డబ్బుఎంతున్నా తరిగిపోతుందని, వనాలు పెరుగుతూనే ఉంటాయని, వనాలనే భవిష్యత్తరాలు ఆస్తులుగా భావించాలని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ విధులకు పరిమితం కాకుండా కరీంనగర్ పోలీసులు సామాజికసేవల్లోనూ ముందుంటూ అన్నింటిలో తమకుతామేసాటి అని నిరూపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రికి ఇష్టమైన జిల్లా కరీంనగర్‌అని, ఏనూతన పథకమైనా కరీంనగర్‌నుండి ప్రకటిస్తారని అలాంటి కరీంనగర్ అడవులకు నియలయంగా మారుతుండం ఇందులో పోలీస్‌శాఖ కీలకపాత్రపోషిస్తుండటం అభినందనీయమన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చింతమొక్కల పెంపకం

8.47 లక్షల చింత మొక్కలను నాటాలని లక్ష్యం
అటవీశాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పక్కా ప్రణాళిక

ఆదిలాబాద్,జూన్26(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా హరితహారంలో భాగంగా ఐదు విడుతలుగా పది కోట్లకుపైగా మొక్కలు నాటారు. ఇందులో 70 శాతం వరకు బతికి ఉండగా.. చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటనున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1508 గ్రామ పంచాయతీలు ఉండగా.. ప్రతి పంచాయితీకి 40 వేల మొక్కల చొప్పున పెంచుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అటవీశాఖ, గ్రామ పంచాయతీల్లో కలిపి 8.47 లక్షల చింత మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వాణిజ్యపరంగా మంచి ఫలితాలు రానున్నాయని గుర్తించారు.అటవీశాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 2.08 లక్షలు, పంచాయతీల్లో 6.39 లక్షల చింత మొక్కలను నాటనున్నారు. ఈసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా భారీ సంఖ్యలో చింత మొక్కలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాలో అటు అటవీశాఖ, ఇటు గ్రామ పంచాయతీల్లో కలిపి 8.47 లక్షల చింత మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నా రు. అటవీశాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 2.08 లక్షలు, పంచాయ తీల్లో 6.39 లక్షల చింత మొక్కలు నాటనున్నారు. ఆదిలాబాద్ అటవీ సర్కిల్ పరిధిలో 1.67 లక్షల మొక్కలు, కవ్వాల్ రిజర్వు ఫారెస్టు పరిధిలో 40,800 మొక్కలు నాటనున్నారు. పంచాయతీలకు సంబంధించి 6.39 లక్షల మొక్కలు నాటుతుండగా.. ఆదిలాబాద్ జిల్లాలో 2.20 లక్షలు, ఆసిఫాబాద్ జిల్లాలో 1.41 లక్షలు, నిర్మల్ జిల్లాలో 1.78 లక్షలు, మంచిర్యాల జిల్లాలో లక్ష చొప్పున చింత మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందిం చా రు. ఆదిలాబాద్ సర్కిల్ అడవులు, కవ్వాల్ రిజర్వు ఫారెస్టులో అటవీశాఖ తోపాటు ఎన్ఆర్ఈజీఎస్ నర్సరీల నుంచి చింత మొక్కలను సరఫరా చేస్తున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 33.22 లక్షలు, అటవీశాఖ ఆధ్వర్యంలో 7 లక్షలు, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2 లక్షల మొక్కలను నాటనున్నారు. ఈ సారి మియావాకి పద్ధతిలో 18 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. జపాన్ తరహాలో మియావాకి పద్ధతిలో చిట్టడువులు పెంచడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటి సంరక్షిస్తే ఫలితం ఉంటుందని భావిస్తున్నారు. తలమడుగు మండలం సుంకిడి, రుయ్యాడి గ్రామాల్లో ఇప్పటికే మియావాకి పద్ధతిలో మొక్కలు నాటారు. ఈ విడతలో 13 మండలాల్లో ఈ విధానంలో 18 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎకరంలో 4 వేల మొక్కలు నాటి నీటి సౌకర్యం కల్పించడంతోపాటు సంరక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తారు. మీటరు దూరంలో పెద్దగా పెరిగే మొక్క నుంచి చిన్నగా పెరిగేది నాటుతారు. బోథ్ మండలం సాకేర, బజార్‌హత్నూర్ మండలం జాతర్ల, ఆదిలాబాద్ మండలం చాందా(టీ), బేల మండలం టాక్లీ, ఇచ్చోడ మండలం ముక్రా(కే), ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్, జైనథ్ మండలం గిమ్మ, నా ర్నూర్ మండలం గంగాపూర్, నేరడిగొండ, ఉ ట్నూర్ మండలంకేబీ కాంప్లెక్స్, తాంసి చెక్ డ్యాం, మావల పార్కు, తలమడుగు మండలం పల్లి(కే) గ్రామాల్లో మియావాకి విధానంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ యేడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.23 కోట్ల మొక్కలు నాటే లక్ష్యంతో అధికార యంత్రాంగం ముందుకు పోతున్నది. ఇప్పటికే ముమ్మరంగా గుంతలు తవ్వించి, మొక్కలు నాటుతున్నారు. గురువారం నుంచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఉమ్మడి జిల్లాలో ఐదువిడతల్లో పది కోట్లకు పైగా మొక్కలు నాటగా.. తాజాగా 2.23 కోట్ల మొక్క లు నాటేందుకు సర్వం సిద్ధం చేశారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని అటవీ, పంచాయతీ, మున్సిపాలిటీ, ఉద్యానవన శాఖల నర్సరీల్లో 2.74 కోట్ల మొక్కలు సిద్ధంగా ఉంచారు. ఐదు విడుతల్లో నాటిన మొక్క ల్లో 70 శాతం వరకు బతికి ఉండగా.. చనిపోయిన వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి హరితహారం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతుండగా.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఇందులో భాగస్వాములు కానున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1508 గ్రామ పంచాయతీలు ఉండగా.. ప్రతి జీపీకి 40 వేల మొక్కల చొప్పున పెంచుతున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకో నర్సరీ చొప్పున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,508 నర్సరీలు ఏర్పాటు చేసి 2.74 కోట్ల మొక్కలు పెంచుతున్నారు. ఐదారు నెలలుగా వాటిని కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఆరోవిడతలో హరితహారానికి అవసరమైన మొక్కలను అధికారులు ప్రతి గ్రామపంచాయతీ నర్సరీల్లో సిద్ధంగా ఉంచారు. జిల్లాలో రెండు విడుతలుగా నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో నర్సరీల ఏర్పాటు కోసం స్థలాలను గుర్తించి పంచాయతీల పరిధిలో అవసరమైన మొక్కలను పెంచుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ, గ్రామాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ ప్రాంతాలు, రోడ్లకు ఇరువైపులా అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నారు. ప్రతి గ్రామంలో 5 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. వీటి సంరక్షణ బాధ్యతలు పంచాయతీలు చూడాలి. న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్యే జోగు రామన్న, విజయ డెయిరీ కార్యాలయంలో రాష్ట్ర డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి, మావల మండలం బట్టిసావర్గాం జ్యోతి బాపూలే పాఠశాలలో కలెక్టర్ మొక్కలు నాటారు.

ధాన్యం దిగుబడి పెరిగింది

పెంపకానికి సిద్ధంగా మొక్కల పంపిణీ

భద్రాద్రికొత్తగూడెం,జూన్26 (ఆర్ ఎన్ఎ): గత వేసవిలో సాగర్ జలాలు రైతులకు పుష్కలంగా అందటంతోపాటు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయడంతో అధిక విస్తీర్ణంలో, ఆశించిన పంట దిగుబడి సాధ్యపడిందని జిల్లా వ్యవసాయ అధికారులు అన్నారు. సరైనన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. ఈ సీజన్‌లో లక్ష్యాన్ని మించి ధాన్యం దిగుబడి సాధించడం జరిగిందని అన్నారు. అధిక దిగుబడికి పచ్చిరొట్ట, సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. ఈ వ్యవసాయ సీజన్‌కు సంబంధించి తొలిసారిగా పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద విత్తనాలు పొందాల్సిందిగా రైతులకు సూచించారు. ఇదిలావుంటే వ్యవసాయశాఖ రెవెన్యూ శాఖ సంయుక్తంగా రైతుల వివరాలు నమోదు చేసి అందులో ఉన్న పొరపాట్లను సరిచేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డులలో ఏవైనా లోపాలు ఉంటే రైతులు ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చి సరి చేయించుకోవాలని సూచించారు. ఇదిలావుంటే జిల్లాలో ధాన్యం విక్రయించిన రైతులకు దాదాపు బకాయిలు చెల్లించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు ఇంకా డబ్బులు రావాల్సి ఉంటే వాటిని త్వరలో చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కల నాటాలని అన్నారు. మొక్కలు పంపిణీకి రిజిష్టర్లు నిర్వహించాలని సూచించారు. రైతు పేరు, సర్వే నంబరు, ఆధార్ నంబర్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు. టేకు మొక్కలు పెంచడంతో రైతులకు వచ్చే లాభాలను వివరించాలన్నారు. టేకు మొక్కలు సంవత్సరంలో ఆరు ఫీట్లు ఎత్తు పెరుగుతుందని, 15 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల వరకు పెంచితే లక్ష రూపాయల ఆదాయం ఉంటుందని అన్నారు. టేకు చెట్లతో పంటలకు ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. ఈదురు గాలులకు పంట నష్టపో కుండా టేకు చెట్లు కాపాడతాయన్నారు. రెండు మీటర్ల దూరంలో ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని, రైతులకు పంచిన వాటిని ప్లాంటేషన్ చేసే విధంగా చూడాలన్నారు. టేకు చెట్లు పెరిగిన తర్వాత అ మ్మడానికి అటవీశాఖ వారి నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవని వివరించారు.

తెలంగాణ అద్భుతం కాళేశ్వరం ప్రాజెక్ట్

కోటి ఎకరాల తెలంగాణ మాగాణం సాకారం

కాంగ్రెస్‌కు నిజంగానే నూకలు చెల్లాయి: ఎమ్మెల్యే

ఆలేరు,జూన్26(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుతమని, దీనిని ప్రతి ఒక్కరూ సందర్శించి తెలుసుకోవాలని ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. కాళేశ్వరం నీళ్లు ఆలేరు,భువనగిరి ప్రాంతాలకు చేరుకోవడం నిజంగా ఆనందించదగ్గ క్షణాలని అన్నారు. విమర్శకులకు సిఎం కెసిఆర్ నీటితో సమాధానం చెప్పారని అన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులం దీనిని సందర్శించి తెలుసుకోవడం ద్వారా తెలంగాణలో అద్భుతమైన ప్రాజెక్ట్ రాబోతున్నదని గుర్తించామని అన్నారు. కోటి ఎకరాల తెలంగాన మాగాణం అంటున్న సిఎం కెసిఆర్ అందుకు ఎలా కృషి చేస్తున్నారో ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చూశాక మరింతగా అర్థంఅ య్యిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు దీనిని జీర్ణించుకోలేకనే పదేపదే విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రా

మళ్లీ పత్తివైపే రైతుల మొగ్గు

-నియంత్రిత సాగులో పెరిగిన విస్తీర్ణం

ఆదిలాబాద్,జూన్26(ఆర్ఎన్ఎ): వ్యవసాయా అధికారుల సూచనలను పాటించడంతో ఈ యేడు రైతులు మళ్లీ పత్తివైపే అత్యధికంగా మొగ్గు చూపారు. మార్కెట్లో పత్తికి మద్దతు ధర ఉండంతో పాటు దిగుబడి అధికంగా రావడంతో అన్నదాతలు పత్తి పంటను సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది రైతులు అధికంగా కంది పంటను సాగు చేశారు. పంట దిగుబడి ఉన్న మార్కెట్లో మద్దతు ధర లేక రైతులు ఈ ఏడాది అధికంగా సాగు చేయడం లేదు. వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో రైతులు సంతోషంగా పత్తి విత్తనాలు వేశారు. పత్తి పంట సాగు చేసేందుకు రైతులు ఎకరాకు రూ.15వేల నుంచి 20వేల వరకు ఖర్చు చేస్తున్నారు. గతంలో పత్తి వేసిన రైతులు నీటిపారుదల సౌకర్యం ఉన్న వారు జొన్న పంటను సాగు చేస్తున్నారు. నీటి సౌకర్యం ఉన్న రైతులు రెండు పంటలు సాగు చేస్తున్నారు. ల్గ÷తులు పత్తి పంటను అధికంగా వర్షధారంగా సాగు చేస్తున్నారు. గతంలో జొన్న, పెసరి, మినుము, కంది పంటలు సాగు చేసే రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. పత్తి అమ్మకాలు చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవు. అదేవిధంగా పత్తి పంటలో కందిని సాగు చేస్తారు. పత్తి విత్తనాలు వేసేందుకు అనుకూలంగా వర్షాలు కురవడంతో రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. విత్తనాలు వేసేందుకు ముందుగానే రైతులు డీఏపీ, యూరియా, పోటాష్ ఎరువులు భూమిలో వేశారు. వర్షాలు పడడంతో విత్తనాలు వేయడంతో పాటు వానలు పండంతో మొక్కలు రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. వాతావరణం పత్తి పంటకు అనుకూలంగా ఉండడంతో కలుపు తీసి ఎరువులు వేసేందుకు రైతులు సిద్ధంగా కావడం జరుగుతుంది.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

-సంక్షేమ పథకాలపై విమర్శలు తగవు: ఎమ్మెల్యే

సిద్దిపేట,జూన్26(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా దూసుకుపోతూ ఆర్థికరంగంలో ఒడిదుడుకులను కూడా తట్టుకుని నిలచిందని టిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి అన్నారు. ఆంధ్రా పాలకుల మోచేతి నీళ్లు తాగేనాయకులు ప్రజాసంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసేందుకు చవకబారు మాటలు మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరం నీటితో గోదావరి జలాలను తీసుకుని వచ్చిన సిఎం కెసిఆర్ ధన్య జీవుడన్నారు. నియోజకవర్గంలోని పలుప్రాంతాల్లో ఆయన హరితహార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. గోదావరి జలాలతో సిద్దిపేట జిల్లా సస్యశ్యామలం కానుందన్నారు. మిషన్ కాకతీయతో చెరువ్లోలకి నీరు చేరడంతో నీటి కరువు దూరమయ్యిందని రైతులకు, వృత్తిదారులకు ప్రభుత్వం ఆపన్న హస్తాన్ని అందించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అందించిన గొర్రెలతో, సంక్షేమ పథకాలతో ఓ వైపు ఉపాధి బట్టి పని చేసుకుంటుంటే, ప్రభుత్వ పథకాలపై పనిలేని అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏమాత్రం అవగాహన లేని కాంగ్రెస్,టిడిపి నేతలు నోటికొచ్చిందల్లా మాట్లాడుతున్నారన్నారు. పూటకోమాట మాట్లాడుతూ ప్రజల్లో తన ఉనికిని కాపాడుకోవడానికి వారు పాటుపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అద్భుతమైన పాలన చూసి ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు.

హరితహారంతో పర్యావారణ సమ్యకు చెక్

-యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటిన నేతలు

నల్లగొండ,జూన్26(ఆర్ఎన్ఎ): ప్రపంచం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య..పర్యావరణ సమస్య అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి జగదీశ్ రెడ్డిలు అన్నారు. దీనిని ఎదుర్కొనేందుకే సిఎం కెసిఆర్ హరితహారంత కార్యక్రమం చేపట్టారని అన్నారు. జిల్లాలోని అన్నెపర్తి శివారులోని మహాత్మగాంధీ యూనివర్సిటీ ముందుభాగంలో ఆరో విడుత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ..భూమిపై 33శాతం అడవులు ఉండాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆరు శాతం కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం నుంచి బయట పడడానికి హరితహారం దోహదం చేస్తుందన్నారు. ప్రజా ఉద్యమంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సీఎం తీసుకొచ్చా రని దీనిని సమిష్టిగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైవేలపై పచ్చదనం కూడా సీఎం కృషి వల్లనే సాధ్యమైందన్నారు. ఫారెస్ట్ భూముల ఆక్రమణ సరికాదని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజలు కూడా ఎక్కడికక్కడ మొక్కలు నాటితే సమస్య రాదన్నారు.

రైల్వే స్టేషన్లలో మాస్కులు,శానిటైజర్ల అమ్మకాలు

-తప్పనిసరి చేసిన రైల్వే శాఖ

హైదరాబాద్,జూన్25(ఆర్ఎన్ఎ): మాస్క్, శానిటైజర్ మన జీవితాల్లో భాగం చేసుకోవాలి అని పదే పదే డాక్టర్లు చెబుతున్నారు. రైలు ప్రయాణాలు చేసేటప్పుడు హడావిడిగా వస్తే కంగారు పడవలసిన పన్లేదు. ప్లాట్ ఫామ్ మీద ఉన్న అన్ని స్టాల్స్ లో కరోనా వ్యాప్తి నివారణ వస్తువులను అమ్మాలని రైల్వే శాఖ ఆదేశించింది. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. ఎమ్మార్పీ ధరకు మాత్రమే అమ్మాలని ఒక్క పైసా ఎక్కువ తీసుకున్నా చర్యలు తీసుకోబడతాయని దుకాణదారులను హెచ్చరించింది. వీటితో పాటు బెడ్ రోల్ కిట్ కూడా దొరుకుతుంది. ఇందులో దిండు, దిండు కవర్, దుప్పటి, ఫేస్ టవల్ ఉంటాయి. ఇవి నాణ్యమైనవి అమ్మాలని సూచించింది. ఇంతకు ముందు ఏసీ బోగీల్లో వారికి రైల్వే శాఖ సరఫరా చేసేది. ఇప్పుడు కరోనా కారణంగా ఆ సౌకర్యాన్ని ఎత్తివేసింది. దాంతో ఎవరి దుప్పటి, దిండు వారే తెచ్చుకోవాలి.

నాకూ లైంగిక వేధింపులు తప్పలేదు

-ఓ ఇంటర్వ్యూలో నటి రెజీనా వెల్లడి

హైదరాబాద్,జూన్26(ఆర్ఎన్ఎ): మీటూ ఉద్యమం తర్వాత చాలా మంది హీరోయిన్లు తమ జీవితంలో ఎదురైన లైంగిక సమస్యలని బహిరంగంగా చెప్పుకొచ్చారు. రీసెంట్‌గా యంగ్ హీరోయిన్ రెజీనా ఓ ఇంటర్వ్యూలో నడి రోడ్డుపైనే లైంగిక వేధింపులు ఎదుర్కొన్న సంఘటనను తెలిపింది. మహిళలకి లైంగిక వేధింపులు తరచూ ఎదురవుతూనే ఉంటాయి. నన్ను శారీరికంగా లొంగదీసుకునేందుకు చాలా మంది ప్రయత్నించారు అని రెజీనా పేర్కొంది. 'మిస్టర్ చంద్రమౌళి' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ మీడియా సంస్థతో మాట్లాడిన రెజీనా.. కాలేజ్ డేస్‌లో పాపులర్ థియేటర్ దగ్గర కొంత మంది అబ్బాయిలు నన్ను లైంగికంగా వేధించారు. నా పెదాలని తాకేందుకు ప్రయత్నించడంతో చాలా బాధనిపించింది. నన్ను వేధించిన వ్యక్తిని జనంలోనే కొట్టాను. ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో కొంత భయపడుకుంటూ ఉన్న నేను ఇప్పుడు చాలా స్ట్రాం÷-రగ్ అయ్యాను అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది రెజీనా. తెలుగుతో పాటు తమిళ, కన్నడ సినిమాల్లో కూడా నటించిన రెజీనా.. చిరంజీవి హీరోగా రాబోతున్న 'ఆచార్య' మూవీలో ఐటెం సాంగ్‌లో నటించింది.

కుప్పం కెనాల్ పనుల నిలిపివేత తగదు

-చంద్రబాబు ఆందోళన

అమరావతి,జూన్26(ఆర్ఎన్ఎ): కుప్పం బ్రాంచ్ కెనాల్ పనుల నిలిపివేతపై చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 90శాతం పూర్తయ్యాయన్నారు. మిగిలిన 10

శాతం పనులు గత 13నెలలుగా పెండింగ్‌లో పెట్టడం బాధాకరమన్నారు. ప్రభుత్వంలో మార్పులు నీటిపారుదల ప్రాజెక్టుల పనులకు తీవ్ర విఘాతం కలిగిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి చంద్రబాబు లేఖ రాశారు. హరితాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని మార్చాలన్న సంకల్పానికి అవరోధం కలిగింది. 'నీరు-ప్రగతి' పనులు నిలిపేయడం మరో అనాలోచిత చర్య అని పేర్కొన్నారు. గతంలో చేసిన పనులకు బిల్లులు నిలిపేయడం కక్ష సాధింపేనన్నారు. 13నెలలుగా అన్ని జిల్లాలలో ప్రాజెక్టుల పనులు ఆగిపోయా యన్నారు. రాష్ట్ర రైతుల్లో, ఇతర వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన నెలకొందని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో పెండింగ్ నీటి పారుదల ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని చంద్రబాబు కోరారు.

రైతుబంధు కింద రూ.6,888.43 కోట్లు జమ

3 రోజుల్లోనే రైతులకు నగదు బదిలీ
ఉమ్మడి మెదక్ జిల్లాను హరితవనంగా మార్చాలి
పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి,జూన్26(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతుబంధు కింద రూ.6,888.43 కోట్లు జమ చేశామని ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. మొత్తం 54.22 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యిందని చెప్పారు. జిల్లాలోని పటాన్‌టెరు మండలం పెద్దకంజర్లలో రైతు వేదికకు మంత్రి భూమిపూజ చేశారు. మొత్తం కోటి 33 లక్షల ఎకరాలకు రైతుబంధు సాయం అందించామన్నారు. సీఎం ఆదేశాల మేరకు 3 రోజుల్లోనే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నగదు బదిలీ చేశామని వెల్లడించారు. రైతును శక్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి జిల్లాలో 116 రైతువేదికలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్‌కు ధోకా లేదని హరీశ్ రావు పేర్కొన్నారు. నిర్మాణ రంగంలో కొత్త ప్రాజెక్టులు రావడంవల్ల ఉపాధి పెరగడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని వెల్లడించారు. మిగతా నగరాలకంటే హైదరాబాద్‌కు రియల్ఎస్టేట్‌లో అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. పటాన్‌చెరు దర్గాలో జరిగిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీలు ప్రభాకర్ రెడ్డి, బీబీ పాటిల్‌తో కలిసి మంత్రి మొక్కలు నాటారు. ఉమ్మడి మెదక్ జిల్లాను హరితవనంగా మార్చాలని హరీశ్ రావు పిలుపు నిచ్చారు. పటాన్ చెరు శివారు ఈద్గాలో మంత్రి ప్రార్థనలు చేశారు. అనంతరం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఆరో విడుత హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. భవిష్యత్ తరాలకు మనమే పచ్చదనాన్ని అందించాలని సూచించారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఊరూరా విరివిగా మొక్కలు నాటాలని మంత్రి కోరారు.

నిరాడంబరంగా గోల్కొండ బోనాలు

అట్టహాసం లేకుండా తొలి పూజలు

హైదరాబాద్,జూన్25(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ప్రతి ఏడాది ఆషాఢమాసంలో ఎంతో వైభవంగా నిర్వహించే బోనాల ఉత్సవాలు ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా గోల్కొండలో ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా మొదటిరోజున బోనాలు గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబికా అమ్మవారి ఆలయంలో ప్రారంభం అవుతాయి. ఆ తరువాత సికింద్రాబాద్, పాతబస్తీతో సహా ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తారు. 9రోజుల పాటు నిర్వహించే ఈ బోనాలు ఉత్సవాలు గోల్కొండ కోటలో ప్రారంభమై అన్ని ప్రాంతాల్లో జరుపుకున్న అనంతరం చివరకు ఇక్కడే ముగుస్తాయి. ఈ ఏడాది కరోనా మహమ్మారి విజృంభిస్తుండడంతో బోనాల జాతరను నిరాడంబరంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగానే గురువారం లంగర్‌హౌస్‌లో అమ్మవారి చిత్రపటం, తొట్టెలకు పూజలు నిర్వహించారు. ఆ తరువాత గోల్కొండ ఫోటాబజార్‌లోని పూజారి అనంతాచారి ఇంటికి లంగర్ హౌజ్ నుంచి తొట్టెలను తీసుకువస్తారు. ఆ తరువాత వారు అక్కడే తొట్టెలకు, అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. అమ్మావారు పూజలు అందుకున్న అనంతరం అమ్మవారి విగ్రహాన్ని కోటపైన ఉన్న ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇక ఈ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి మహేందర్‌కుమార్ తెలిపారు. ఇక ఈ సారి నిర్వహించే ఉత్సవాలకు కేవలం 10 మంది పోలీసులు మాత్రమే అనుమతించారు. ఆలయ పూజారి, దేవాదాయశాఖ అధికారులు, ఆలయ వృత్తిపనివారు బోనాలను నిర్వహిస్తారు. అంతే కాదు ఈ సంవత్సరం ఊరేగింపు, దప్పువాయిద్యాలు, బ్యాండు మేళాలు, పోతురాజుల నృత్యాలు లేకుండా బోనాల పండగ ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ఉదయం 8 గంటలకు పూజాకార్యక్రమాలు ఆరంభంకాగా మధ్యాహ్నం 12 గంటల్లోపు అమ్మవారి విగ్రహాన్ని ఆలయానికి తరలించారు.

తొలిరోజు ఉత్సాహంగా సాగిన హరితహారం

నగరంతో పాటు పరిసర గ్రామాల్లో పెద్ద ఎత్తున కార్యక్రమం
ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనడంతో విజయవంతం

హైదరాబాద్,జూన్26(ఆర్ఎన్ఎ): తొలిరోజు హరితహారం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు, అధికారులు ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటి ప్రజలను ఉత్సాహపరిచారు. కొన్నిచోట్ల ప్రజలను చైతన్యం చేశారు. ఇకహైదరాబాద్‌తో పాటు నగర పరిధిలోని సమీప గ్రామాలు, రంగారెడ్డి జిల్లాలో కూడా పలు కార్యక్రమాలు చేపట్టారు. మంత్రి కేటీఆర్ గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా బల్కంపేటలో స్మశానవాటికలో మొక్కలు నాటారు. మంత్రి తలసాని, మేయర్ బొంతు రామ్మోహన్‌తో పాటు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. అలాగే బోయగూడలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పార్కును కూడా ప్రారంభించారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో హరితహారంలో పాల్గొన్న అనంతరం మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి వెళ్లారు. దుండిగల్‌లోమంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ రాజులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సారి హరితహారం కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున అంతా ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ నర్సరీల నుంచి ఇప్పటికే మొక్కలు గ్రామాలకు, పట్టణాలకు చేరినందున అంతా మొక్కలు నాటాలన్నారు. అలాగే వాటి సంరక్షణను కూడా బాధ్యతగా తీసుకోవాలన్నారు. 'ఈచ్ వన్.. ప్లాంట్ వన్' నినాదంతో అంతా మొక్కలు నాటాలని కెటిఆర్ కోరారు. పట్టణాలు, ప్లలెలు సహా యావత్ తెలంగాణ పచ్చదనంతో కళకళలాడాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

ఆరవ విడత హరితహారంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. మహేశ్వరం మండలం మోహబ్బాత్ నగర్ గ్రామంలోని శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై మొక్కలు నాటారు.. సీఎం కేసీఆర్ ఆశయం మేరకు రాష్ట్రాన్ని ఆకుపచ్చని వనంగా తీర్చిదిద్దుతామని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునేందుకు కృషి చేయాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరులో ఆరవ విడత హరితహారంలో పాల్గొని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మొక్కలు నాటారు. హరిత తెలంగాణనే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. చెట్లను సమృద్ధిగా పెంచితేనే వర్షాలు కురుస్తాయన్నారు. హరిత హారం విజయవంతం కావాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. కాలుష్యాన్ని నివారించడం, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కలిగించాలంటే పచ్చదనం పెంపొందించడం ఒక్కటే మార్గమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల మినీ ట్యాంక్ బండ్‌పై హరిత హారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరేళ్లుగా కోట్లాది మొక్కలు నాటారాని.. సీఎం కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రజలంతా వన సంరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నేరుడుచర్ల మండలం పెంచికలదిన్నెలో జరిగిన హరిత హారం కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లాలో అటవీ భూమి విస్తీర్ణం చాలా తక్కువగా ఉందని, తద్వారా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఆరో విడత హరితహారంలో పాల్గొన్నారు టీఆర్ఎస్ నేత దానం నాగేందర్. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని రామచంద్ర రావు పార్కులో మొక్కలు నాటారు. దేశంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. భవిష్యత్ తరాలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించటమే కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారాయన. ప్రతిఒక్కరు హరితహారంలో పాల్గొని విరివిగా మొక్కలు నాటాలని కోరారు.

హరితహారం దేశంలో ఎక్కడా లేదు

-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిందే: మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్,జూన్26 (ఆంఎన్ఎ): తెలంగాణ తరహాలో మొక్కలు నాటే కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మొక్కలను నాటడం, వాటిని బతికించడం లక్ష్యంగా హరితహారం కార్యక్రమం సాగుతోం దన్నారు. ఆరో విడత హరితహారంలో భాగంగా జిల్లాలోని తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో గల కపిల్ హోమ్స్ , తొర్రూరు పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ఎదురుగా కేజీవీబీ స్కూల్లో మంత్రి మొక్కలు నాటారు. అలాగే తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారి బిల్డింగ్ లో డాక్టర్లకు పీపీఈ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు.

నీఎం కేసీఆర్ సాహసంతో వాతావరణ సమ తుల్యాన్ని కాపాడేందుకు మొక్కలు నాటుతు న్నారని తెలిపారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. అధికారులు లక్ష్యా లకు అనుగుణంగా పని చేయాలి. నిర్లక్ష్యం వహించే అధికారులు, ప్రజాప్రతినిధుల మీద చర్యలు తప్పవని హెచ్చరించారు. మంకీఫుడ్ కోర్టులతో కోతుల బాధ తీరుతుందన్నారు. వైకుంఠ ధామాలు, స్కూల్స్, డంప్ యార్డులు, మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కరోనా వైరస్ విస్తరిస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

హరితహారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో మొక్కలు నాటిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

కరీంనగర్ జిల్లా ధర్మపురి మండలం ఆక్సాయిపల్లె గ్రామానికి చెందిన రామిళ్ల పోచం విద్యుత్ షాక్ తో మరణించడంతో అతని భార్యకు బీమా చెక్కును అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

తూర్పులో హనీట్రాప్ మర్డర్

ఆరు నెలల తరవాత బయటపడ్డ కేసు
మహిళను ఎరగా వేసి చంపిన బంధువు

కాకినాడ,జూన్25(ఆర్ఎన్ఎ): తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన హనీట్రాప్ మర్డర్ కలకలం సృష్టిస్తోంది. కనిపించకుండా పోయిన వ్యక్తి హత్యకు గురైన విషయం ఆరు నెలల తర్వాత ఆలస్యంగా బయటకు వచ్చింది. ముమ్మిడివరం మండలం సి.హెచ్ గున్నేపల్లికి చెందిన రామకృష్ణ గత ఏడాది డిసెంబరు 8న కాకినాడ వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి బయలుదేరాడు. ఆరు నెలలు గడుస్తున్నా ఆయన ఆచూకీ లేకపోవడంతో అతని తల్లి వెంకాయమ్మ ఈ నెల 12న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారించిన పోలీసులు రామకృష్ణ హత్యకు గురైనట్లు తేల్చారు. గత ఏడాది డిసెంబరు 11న కరప మండలంలోని అరట్లకట్ట-కరకుదురు రహదారిలోని పంట కాలువలో ఓ వ్యక్తి మృతదేహం కనిపించింది. అప్పట్లో అక్కడ పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంగా కేసు నమోదు చేశారు. మృతదేహానికి రాయికట్టి ఉండడంతో హత్య చేసి కాలువలో పడేసినట్లు గుర్తించారు. రామకృష్ణ ఫోన్ కాల్ డేటా ఆధారంగా పోలీసులు లోతుగా విచారణ చేపట్టడంతో కరపలో హత్యకు గురైన వ్యక్తి ఆయనేనని గుర్తించారు. రామకృష్ణను ఓ యువతి ద్వారా మభ్యపెట్టి కాకినాడ రప్పించి హత్య చేశారు. భూతగాదాల నేపథ్యంలో రామకృష్ణకు వరుసకు సోదరుడైన శ్రీనివాస ప్రసాద్ ఈ హత్యకు స్కెచ్ వేశాడు. అమ్మాయిని ఎరగా వేసి రామకృష్ణను ముగ్గులోకి దించాడు. గత ఏడాది డిసెంబర్ 8న అమ్మాయి ద్వారా రామకృష్ణను కాకినాడ రప్పించి శ్రీనివాస ప్రసాద్ దారుణంగా హత్య చేశాడు. అనంతరం రామకృష్ణ మృతదేహాన్ని కరప మండలం అరట్లకట్ట సమీపంలో పంట కాలువలో పడేశారు. భూతగాదాలో ఒక సందర్భంలో శ్రీనివాస ప్రసాద్‌ను రామకృష్ణ కొట్టడంతో అవమానభారంతో ఈ మర్డర్‌కు స్కెచ్ వేశారని తేలింది. రామకృష్ణ హత్య విషయం బయటకు రాకుండా నిందితుడు శ్రీనివాస ప్రసాద్ మరో నాటకం మొదలుపెట్టాడు. హత్యకు సహాయం తీసుకున్న అమ్మాయి చేత రామకృష్ణ కుటుంబ సభ్యులకు ఫోన్ చేయించాడు. తాను రామకృష్ణను పెళ్లి చేసుకున్నానని తిరుపతిలో ఉన్నామని చెప్పించాడు. అప్పుడప్పుడు ఫోన్లు వస్తుండటంతో కుటుంబసభ్యులకు కూడా అనుమానం రాలేదు. అయితే ఆరు నెలలు అవుతున్నా రామకృష్ణ తిరిగి రాకపోవడంతో.. ఫిర్యాదు ఇచ్చారు. పోలీసుల లోతుగా విచారణ జరపడంతో అసలు విషయం బయటపడింది.

కాళేశ్వరంతో గోదావరి పరవళ్లు

-ఉత్సాహంగా ప్రజల సందర్శన

సిద్దిపేట,జూన్26(ఆర్ఎన్ఎ): కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు పూర్తి కావడంతో పాటు కొండపోమ్మకు నీరుచేరడంతో ఇప్పుడీ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారింది. గజ్వేల్ వరకు కాలువల ద్వారా వస్తున్న నీటిని చూసి అనేకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలోని బీడు భూముల్లో గోదారమ్మ పరువళ్లు తొక్కనున్నాయని అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు మంచి పనులు చేస్తుంటే ఓర్వలేక విమర్శలకు దిగుతున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. రైతుల సంక్షేమం కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులను పరిశీలించిన టీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ దేశానికే ఆదర్శమని వంటేరు అన్నారు. కొండపోచమ్మకు కాళేశ్వరం నీరు చేరడంతో వివిధ మండలాలకు చెందిన టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు సందర్శించేందుకు వస్తున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తక్కువ వ్యయం, ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలుగనున్నదని, ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు చోటు లేకుండా ప్రాజెక్ట్ నిర్మాణ పనులు కొనసాగిస్తున్న ఘనత కెసిఆర్‌కు దక్కుతున్నదన్నారు.

కేంద్ర పథకాలపై బిజెపి ప్రచారం

మెదక్,జూన్26(నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ఆరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేందుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా నాయకులు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో ప్రజాసంక్షేమ పథకాలను అవలంబించి మంచి పాలన అందిస్తున్నారని అన్నారు.

ప్రధాని మోడీ నేతృత్వంలో ఏన్డీఏ ప్రభుత్వం 6సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ప్రజలకు సుపరిపాలన, పారదర్శకతకు పెద్దపీట వేశారన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అనే నినాధంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రధాని ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన, అటల్ పింఛన్ యోజన, సుకన్య సమృద్ధి యో జన, ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన, ప్రధాని ము ద్రా యోజన, స్వచ్ఛభారత్ అభియాన్, బేటీ

లాక్‌డౌన్ ఎత్తేయడంతో స్వదేశానికి

పాక్‌నుంచి భారత్ చేరుకున్న 250మంది
సొంతగడ్డకుచేరుకోవడంతో ఉద్వేగం

అమృత్‌సర్,జూన్25(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ సంక్రమణతో లాక్‌డౌన్ అమలు కారణంగా దేశ, విదేశాల్లో చిక్కుకున్న భారతీయులు లాక్‌డౌన్ ఎత్తివేయడంతో తమ ఇళ్లకు తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నుంచి 250 మంది భారతీయ పౌరులు గురువారం స్వదేశానికి తిరిగొచ్చారు. వీరు అట్టారి-వాఘా సరిహద్దు మీదుగా భారత్ చేరుకున్నారు. రానున్న రెండు రోజుల్లో 498 మంది భారతీయులు పాకిస్తాన్ నుంచి అంతర్జాతీయ రహదారుల ద్వారా తిరిగి రానున్నారు. ప్రస్తుతానికి పాకిస్తాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన ప్రజలు అంతా జమ్ముకశ్మీర్‌కు చెందినవారుగా గుర్తించారు. భారత్ చేరుకొన్నవెంటనే వీరంతా తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. చాలా మంది కన్నీళ్లు పెట్టుకొన్నారు. వీరిని తీసుకెళ్లేందుకు జమ్ము కశ్మీర్ నుంచి ప్రత్యేక బస్సులు అమృత్‌సర్ చేరుకున్నాయి. ఇమ్మిగ్రేషన్‌కు ముందు థర్మల్ స్కాన్ చేసిన అనంతరం వీరంతా బస్సుల్లో ఎక్కి జమ్ముకు బయల్దేరారు. పాకిస్తాన్ నుండి వస్తున్న భారతీయ పౌరుల ఆరోగ్య విషయాలను తెలుసుకొనేందుకు అటారీ-వాఘా సరిహద్దు వద్ద వైద్య బృందాలను నియమించారు. ప్రయాణికులందరినీ ఇక్కడ పరిశీలించిన తరువాత వారిని వారివారి స్వగ్రామాలకు పంపించివేశారు. వీరు హోం క్వారంటైన్‌లో 14 రోజులు తమ ఇళ్లలో ఉండాల్సి ఉంటుంది. పాకిస్తాన్ నుంచి తొలి బ్యాచ్ భారతీయ పౌరులు వచ్చారని స్థానిక ఎన్‌డీఎం శివరాజ్ సింగ్ తెలిపారు. వీరందరూ జమ్ము కశ్మీర్ నివాసితులని, వైద్య పరీక్షల తర్వాత వారిని గమ్యస్థానానికి పంపినట్లు చెప్పారు. లాక్‌డౌన్ కారణంగా భారత్-పాకిస్తాన్ మధ్య రహదారిని మూసివేశారు. దాంతో జమ్ముకశ్మీర్, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా సహా ఇతర రాష్ట్రాల నుంచి 746 మంది అక్కడ చిక్కుకున్నారు. వీరంతా తమ బంధువులను చూసేందుకు, మరికొందరు మతపరమైన సందర్శన కోసం పాకిస్తాన్ వెళ్లారు. అయితే, వీరిలో 250 మంది తిరిగి రాగా, మిగిలిన వారు కూడా మరో రెండు రోజుల్లో వచ్చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందిన తరువాత భారత్, పాకిస్తాన్ ప్రభుత్వాలు ఇండో-పాక్ సరిహద్దును మూసి వేశాయి. పాకిస్తాన్‌లో చిక్కుకున్న భారతీయ ప్రజలు గురించి సమాచారం అందుకున్న తరువాత, భారత పౌరులను రోడ్డు మార్గంలో పంపించడానికి ప్రత్యేక అనుమతి ఇవ్వాలని భారత ప్రభుత్వం.. పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది. దీని తరువాత, తమ దేశంలో చిక్కుకున్న భారతీయ పౌరులను వాఘా-అట్టారి సరిహద్దు మీదుగా భారత్ పంపించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించింది.

గాంధీభవన్‌లో కాంగ్రెస్ మౌనదీక్ష

మోదీ విదేశీ విధానం పూర్తిగా విఫలం
చైనా సరిహద్దుల్లో సైనికులు హతమే కారణం
విమర్శలు గుప్పించిన పిసిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్,జూన్26(ఆర్ఎన్ఎ): మోదీ విదేశీ విధానం పూర్తిగా విఫలమైందని పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. మిత్ర దేశాలన్నీ శత్రుదేశాలుగా మారుతున్నాయని చెప్పారు. రష్యాలాంటి మిత్రదేశం కూడా మొహం చాటేస్తోందని వ్యాఖ్యానించారు. నేపాల్ సైతం భారత భూభాగాన్ని తనదిగా చెప్పుకుంటోందని పేర్కొన్నారు. భారత భూభాగంలోకి చైనా రాలేదని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. చైనాకు భారత్ ధీటైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెట్రో ధరల పెంపు నిరసిస్తూ ఈనెల 29న ఆందోళనలు చేపడతున్నట్లు ఉత్తమ్ ప్రకటించారు. ఇదిలావుంటే భారత-చైనా సరిహద్దులో చైనా ఘాతుకానికి బలైన 20 మంది వీర జవాన్లను స్మరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 నుండి 12 గంటల వరకు గంటపాటు మౌన దీక్ష నిర్వహించారు.

అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కేడర్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. గాంధీభవన్‌లో కూడా నేతలు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అమరవీరులకు కాంగ్రెస్ సలాం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిందని అన్నారు. భారత ప్రభుత్వం చైనా గో బ్యాక్ నినాదాన్ని చేపట్టి భారత భూభాగం అంతా తీసుకెళ్లాలని సూచించారు.

సూర్యాపేట సంతోష్ బాబు మరణం బాధ కలిగించిందన్నారు. తాను కూడా ఇండో చైనా బార్డర్ లో పని చేసానని, 47 ఏడేండ్లుగా ఒక్క సైనికుడు చనిపోలేదు...కానీ ఇప్పుడు సైనికులు చనిపోవడం బాధ కలుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇదంతా జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫారిన్ పాలసీ ఫెల్ అయింది. పాకిస్తాన్‌తో, చైనా తో యుద్ధవాతవరణమే నెలకొంది.. ప్రపంచ దేశాలు తిరిగిన ప్రధాని నరేంద్ర మోడీ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. చైనా సైనికులు భారత్ బార్డర్‌లోకే రాలేదని ప్రధాన మంత్రి మోడీ చెప్పారు. మరి మన సైనికులు ఎలా చనిపోయారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. దీక్షలో పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సర్కార్ మరో కీలక నిర్ణయం

బీమా పథకానికి సిఎం జగన్ శ్రీకారం
రైతుల ప్రీమియం వాటాను కూడా ప్రభుత్వమే కట్టేలా చర్యలు
బీమా చెల్లింపుతో 5.94 లక్షల మంది రైతులకు లబ్ది

అమరావతి,జూన్26(ఆర్ఎన్ఎ): రైతులకు బీమా ప్రీమియాన్ని సీఎం జగన్ విడుదల చేశారు. బీమా ప్రీమియం కింద రూ.596.36 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. బీమా చెల్లింపుతో 5.94 లక్షల మంది రైతులకు లబ్దిచేకూరునుంది. రైతు ఖాతాల్లో నేరుగా బీమా ప్రీమియం జమ కానుంది. 2019-20 నుంచి రైతులకు ఉచితంగా వైఎన్ఆర్ రైతు బీమా అమలవుతోంది. బీమా పరిహారం బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని సీఎం జగన్ ప్రకటించారు. రైతులు కట్టాల్సిన ప్రీమియం వాటాను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని సీఎం స్పష్టం చేశారు. క్యంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీమాపై జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రైతులకు ఉచితంగా పంటల బీమా అందిస్తామని సీఎం జగన్ ప్రకటించారు. రైతులకు బీమా అందించేందుకు బీమా సంస్థలతో ప్రభుత్వం చర్చించినట్లు వెల్లడించారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు బీమా పక్రియలో మార్పులు చేసినట్లు వివరించారు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ-క్రాపింగ్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల వద్దే రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. రైతులు వేసిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందిస్తామని సీఎం భరోసా ఇచ్చారుతమది రైతు పక్షపాత ప్రభుత్వమని ఇప్పటికే నిరూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కీలక ముందడుగు వేశారు. పంటల బీమా సొమ్మును రైతులకు చెల్లించేందుకు.. రూ. 596.36 కోట్లు శుక్రవారం విడుదల చేశారు. ఈ మొత్తం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమకానుంది. తద్వారా 5,94,005 మంది రైతులకు లబ్ది చేకూరనుంది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 2019-2020 నుంచి రైతులందరికీ ఉచితంగా వైఎస్సార్ పంటల బీమా అమలు చేస్తామని తెలిపారు. అదే విధంగా రైతు వేసిన పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పిస్తామని పునరుద్ఘాటించారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా కేంద్రంలోనే ఇ- క్రాపింగ్ నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా.. గ్రామ సచివాలయంలో ఉన్న అగ్రికల్చర్, రెవిన్యూ అసిస్టెంట్లు, సర్వేయర్ కలిసి ఇ- క్రాపింగ్ రిజిస్టర్ చేసి.. వెంటనే ఇన్సూరెన్స్‌ను కట్టేలా ఏర్పాటు చేస్తారన్నారు. రైతులు రూపాయి కడితే చాలు.. వారి తరఫున ప్రభుత్వమే ప్రీమియం కడుతుందని.. బీమా పరిహారం పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కాగా పంటల బీమాను ఇ-క్రాప్‌తో అనుసంధానించడం ద్వారా ఖరీఫ్ 2019లో 25.73లక్షలు.. 2019?20 రబీలో 33.03 లక్షల మందికి మొత్తంగా 58.76లక్షలమందికి ఉచితంగా పంటల బీమా సౌకర్యం అందనుంది. గత ప్రభుత్వ హయాంలో బీమా పరిస్థితి ఎలా ఉండేదో.. ఇవాళ మనం చేస్తున్న కార్యక్రమం ద్వారా తెలుస్తోంది. రైతులు ప్రీమియం చెల్లించిన తర్వాత, మిగిలిన వాటాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సగం, కేంద్ర ప్రభుత్వం సగం చెల్లించాలి. సీజన్ ప్రారంభం కాగానే ప్రీమియం చెల్లింపు జరగాలి. అప్పుడే రైతుకు పరిహారం సక్రమంగా అందుతుంది. అయితే గత ప్రభుత్వం బీమా చెల్లించకపోవడం వల్ల రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం రాని పరిస్థితి వచ్చింది. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని సిఎం జగన్ వివరించారు. అందుకే తాము అధికారంలోకి వచ్చాక బీమా కంపెనీలతో చర్చలు జరిపి, ప్రీమియంను చెల్లించి, దాదాపు 5.95 లక్షల మంది రైతులకు బీమా చెల్లించడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం హయాంలో మాదిరి రైతులు నష్టపోయే పరిస్థితి రాకూడదని సమూలంగా మార్పులు తీసుకువచ్చాం. రైతులు కట్టాల్సిన ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తోంది. దేవుడి దయ, మీ అందరి ఆశీస్సులు కారణంగా ఇదంతా చేయగలుగుతున్నాం. ఈ డబ్బును పాత అప్పులకు జమచేసుకోకుండా అన్ ఇన్‌కంబర్డ్ ఖాతాల్లో ఈ బీమా డబ్బును జమ చేస్తున్నాం అని సీఎం జగన్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ రైతుల కోసం చేస్తున్న కృషికి సిఎం జగన్ రైతుబాంధవుడిగా నిలిచిపోతారని అన్నారు. అనేక కార్యక్రమాలతో ఇప్పటికే రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ దశలో బీమా సౌకర్యం వారికి ధైర్యం నింపసనుందన్నారు.

పనిలోకి వెళ్లాలా? ఇన్‌ఫ్లూయెంజా నిరోధానికి వ్యాక్సినేషన్ చేయాలి: నిపుణుల సలహా

హైదరాబాద్, జూన్ 26: ప్రాణాంతక 'కరోనా' మహమ్మారిని నియంత్రించడానికి విధించిన 'లాక్‌డౌన్'ను కేంద్ర ప్రభుత్వం దశలవారీగా క్రమంగా సడలించడంతో దేశం సాధారణ పరిస్థితుల దిశగా అడుగులు వేస్తున్నారు. ఆంక్షలు సడలించడంతో కంపెనీలు, షోరూమ్‌లు తెరుచుకుంటున్నాయి. ఏది ఏమైనా దేశంలో తిరిగి నూతన సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. కానీ కొవిడ్-19 అనంతర కాలంలో నిన్నటి ఆందోళనలు తిరిగి మళ్లీ పునరావృతమవుతున్నాయని ఆరోగ్య రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. అతిపెద్ద అంటు వ్యాధిగా కొవిడ్-19 కొనసాగనున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లూయెంజా ప్రభావం గురించి జాగ్రత్తగా గమనించాలి. అత్యధికంగా వ్యాక్సిన్ సాయంతో నిరోధించగల ఈ అంటు వ్యాధి (వీపీడీ) గురించి కేంద్రీకరించాల్సి ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

లాక్‌డౌన్ ఆంక్షలు సడలిస్తున్నా కొద్దీ దేశంలోకి నైరుతి రుతుపవనాలతో వర్షాకాలం ప్రవేశిస్తోంది. తదనుగుణంగా కొవిడ్-19 నేపథ్యంలో ఇన్‌ఫ్లూయెంజా ముప్పు పొంచి ఉంది. రెండు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా కష్టతరంగా శ్వాస తీసుకోవడం, జ్వరం, న్యూమోనియా లక్షణాలు ఇబ్బందికరంగా మారతాయని క్లినికల్ ప్రెజెంటేషన్‌లో తేలింది.

ఇన్‌ఫ్లూయెంజాను నిరోధించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్?వో) సిఫారసుల మేరకు ఇన్‌ఫ్లూయెంజా ఖ్వాడ్రివాలెంట్ వ్యాక్సిన్ వేయించుకోవాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ మాజీ వైద్యాధికారి డాక్టర్ జీ సంపత్ మాట్లాడుతూ 'పెద్దల వ్యాక్సినేషన్‌కు ఇచ్చే ప్రాధాన్యం పిల్లల వ్యాక్సినేషన్ విషయమై ఇవ్వడం లేదు. జీవనశైలితోపాటు తలెత్తే వ్యాధులతో ప్రపంచం ఒత్తిళ్లమయం. పిల్లల కంటే వ్యాక్సినేషన్ కంటే పెద్దలకు వ్యాక్సినేషన్ చేయించాల్సిన అవసరం ఉంది. కొవిడ్-19 మాదిరిగా ఇన్‌ఫ్లూయెంజాలు మధుమేహం, ఆస్తమా, హృదయ సంబంధ వ్యాధులు (సీవీడీ), దీర్ఘకాలిక అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిజార్డర్ (సీవోపీడీ) తదితర వ్యాధులను ప్రభావితం చేస్తాయి. దీనికి వ్యతిరేకంగా రక్షణ కవచం ఏర్పాటు చేసుకుని పనిలోకి వెళ్లడం కీలకం' అని తెలిపారు.

కార్పొరేట్ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు ఇన్‌ఫ్లూయెంజా నుంచి రక్షణ కల్పించడం కోసం వెల్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. కరోనా మహమ్మారిని నియంత్రించడానికి ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్న వేళ కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులను ఇన్‌ఫ్లూయెంజా నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

రక్షకులకు రక్షణ కల్పించాలి

వ్యక్తులు తమ పని ప్రారంభించడానికి వీలుగా వైద్య సేవలందిస్తున్న ఆరోగ్య పరిరక్షణ కార్యకర్తలకు ఇన్‌ఫ్లూయెంజా నిరోధక వ్యాక్సిన్ వాడటం తప్పనిసరి. కరోనాపై ముందు వరుసలో నిలిచి పోరాడుతున్న యోధులకు వ్యాక్సిన్ సాయంతో నిరోధించగల ఈ అంటు వ్యాధులు (వీపీడీ), ఇన్‌ఫ్లూయెంజా నుంచి ముప్పు పొంచి ఉంది. రోగుల నుంచి రక్షణ కల్పించడానికి వ్యాక్సినేషన్ ఇవ్వాల్సి ఉంది.

హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ మాజీ వైద్యాధికారి డాక్టర్ జీ సంపత్ మాట్లాడుతూ..'ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య పరిరక్షణ వాతావరణంలో మార్పు వస్తోంది. ఉద్యోగుల వెల్ నెస్ కార్యక్రమాలు అమలు చేయాల్సి అవసరం ఉంది. లాక్‌డౌన్ ఆంక్షలను సడలిస్తున్నా కొద్దీ మానసిక ఆరోగ్యంపై కేంద్రీకరించాల్సి ఉంది. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ఇన్‌ఫ్లూయెంజా వంటి కరోనా నుంచి రక్షణకు వ్యాక్సినేషన్ తర్వాతే విధులకు హాజరయ్యేందుకు వెళ్లడం మంచిది' అని పేర్కొన్నారు.

మళ్లీ బిజిపిలోకి ఆ నలుగురు ఎమ్మెల్యేలు

షిల్లాంగ్,జూన్25(ఆర్ఎన్ఎ): మణిపూర్ నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్పీపీ)కి రాజీనామా చేసిన నలుగురు మంత్రులు మళ్లీ తిరిగి ప్రభుత్వంలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఎన్పీపీ ప్రెసిడెంట్, మేఘాలయ సీఎం కన్రాడ్ సంగ్మా గురువారం తెలిపారు. బీరేన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని వారు చెప్పినట్లు వెల్లడించారు.రాజ్యసభ ఎన్నికలకు ముందు నాటకీయ పరిణామాల మధ్య ప్రభుత్వం నుంచి తప్పుకున్న మంత్రులు తిరిగి మద్దతు ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ బుధవారం పేర్కొన్న సంగతి తెలిసిందే.

సైనడ్ మోహన్‌కు జీవిత ఖైదు

ఉరితీయాలంటూ బాధిత కుటుంబాల ఆందోళన

బెంగళూరు,జూన్26(ఆర్ఎన్ఎ): కర్ణాటకలో తీవ్ర కలకలం రేపిన సైనైడ్ మోహన్ కు 20వ కేసులో జీవిత ఖైదు పడింది. దాదాపు 20 మంది మహిళలపై లైంగికదాడికి పాల్పడి, వారిపై సైనైడ్‌ను ప్రయోగించి, దారుణంగా చంపిన మోహన్ పేరు, ఆపై సైనైడ్ మోహన్‌గా స్థిరపడింది. ఇప్పటికే జైల్లో ఉన్న అతనిపై 2009లో కేరళ మహిళపై లైంగికదాడి కేసు నిర్ధారణ అయింది. ప్రస్తుతం 57 ఏళ్ల వయసులో ఉన్న మోహన్ ను ఈ కేసులో దోషిగా నిర్ధారించిన కోర్టు జీవిత ఖైదును విధిస్తున్నట్టు ప్రకటించింది.

కేరళలోని కాసర్ గోడ్ కు చెందిన 25 ఏళ్ల మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, బెంగళూరుకు తీసుకెళ్లిన మోహన్, ఓ లాడ్జిలో బస చేసి, లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆపై గర్భ నిరోధక మాత్రని చెబుతూ, సైనైడ్ పూసిన మాత్ర ఇవ్వడంతో ఆమె మరణించింది. ఇదిలావుంచితే, అంతకుముందు మోహన్ 19 మందిపై లైంగిక దాడులు చేసి, సైనైడ్ తో చంపాడు. మొత్తం 46 మంది సాక్షులను విచారించి, 89 ఆధారాలను పరిశీలించిన మంగళూరు 6వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జీవిత ఖైదు విధిస్తున్నట్టు తీర్పిచ్చారు. మృతురాలి వద్ద మోహన్ దొంగిలించిన ఆభరణాన్ని అతని రెండవ భార్య వద్ద పోలీసులు రికవరీ చేశారు. దీన్ని మృతురాలి తల్లికి అందించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఇప్పటికే మోహన్ కు ఐదు కేసుల్లో మరణశిక్ష, మిగిలిన కేసుల్లో జీవిత ఖైదు విధించారు. అతన్ని ఉరి తీసి చంపాలని బాధిత కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.

వరల్డ్ మ్యూజిక్ డే సందర్భంగా 'ఫిర్ దిల్ బోలేగా యే! ' పాటతో
చిన్నారుల తిరుగులేని స్ఫూర్తిని వేడుక చేస్తున్న సోనీ యే!

హైదరాబాద్, జూన్, 26, సంగీతం ఓకరి ఊహలకు రెక్కలను ఇస్తుందని అంటారు. సరిహద్దులను, భాషలను అధిగమిస్తూ ప్రజలకు సన్నిహితమయ్యే శక్తి మరియు వారిలో సంతోషాన్ని, మనమంతా ఒక్కటే అనే భావనను పెంపొందించే శక్తి సంగీతానికి ఉంది. మరీ ముఖ్యంగా అన్ని వయస్సులకు చెందిన పిల్లల్లో. నర్సరీ పద్యాలు, పాటలు, జింగిల్స్ లాంటివి వింటే చాలు....పిల్లలు ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తాయి. నేడు పిల్లలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాల్సి రావడంతో పరీక్షా సమయాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సోనీ జంజ! వరల్డ్ మ్యూజిక్ డే సందర్భాన్ని పురస్కరిం చుకొని ? ఆశను రేకెత్తించే పాట ? ఫిర్ దిల్ బోలేగా యే ? తో సంగీతానికి గల నయం చేసే శక్తిని వేడుక చేస్తోంది. ఈ ప్రత్యేక పాట ద్వారా చిన్నారుల్లో ఆనందోత్సాహాలు నింపడం, వారి సహనాన్ని ప్రశంసించడం, రాబో యే ఆనందదాయక జీవితాలు ఎలా ఉంటాయో తెలియజేయడం ఈ చిన్నారుల వినోద చానల్ లక్ష్యం. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల పోరాటానికి ఓ అసాధారణ గుర్తింపును ఈ పాట అందిస్తుంది. అంతేకాదు విసుగు తొలగిపోయేందుకు వినూత్నదాయక, వినోదాత్మక మార్గాలను కూడా అందిస్తుంది. ఆకర్షణీయంగా ఉండే 'దిల్ బోలేగా యే!" వాక్యం అన్ని వయస్సులకు చెందిన పిల్లల్లోనూ ఆశావాదాన్ని రేకెత్తిస్తోంది!

భావితరాలకు ఆకుపచ్చని తెలంగాణను కానుకగా అందిద్దాం

ములుగు,జూన్26(ఆర్ఎన్ఎ): భావితరాలకు బంగారు తెలంగాణను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలు ప్రారంభించారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హరితహారంతో పచ్చని తెలంగాణను సృష్టించాలన్న పట్టుదలతో ఉన్నారని అన్నారు. పర్యావరణహితం కోరి పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని చెప్పారు. ఆరో విడత హరితహారంలో సందర్భంగా జిల్లాలోని జాకారం, బండారు, వెంకటాపురం గ్రామాల్లో మొక్కలు నాటారు. మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుత్యత ఏర్పడుతుందన్నారు. పచ్చని చెట్లతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, భావి తరాలకు చెట్లను బహుమతిగా అందజేయాలని, హరితహారంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. భావి తరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ హరితహారాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని సత్యవతి అన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, అప్పుడే సీఎం కేసీఆర్ కల సాకారమవుతుందన్నారు.అడవుల నరికివేత, క్షీణించడమే అనేక అనర్థాలకు మూలమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన ఆలోచనల్లోనుంచి పుట్టిన హరితహారం కార్యక్రమంతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సీతక్క, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

అడవుల పునరుద్ధరణలో భాగస్వాములం కావాలి: పువ్వాడ

భద్రాద్రి కొత్తగూడెం,జూన్26(ఆర్ఎన్ఎ): మారుమూల ప్రాంతంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడం సంతోషంగా ఉందని వాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

జిల్లాలోని చర్ల గ్రామం లక్ష్మీ కాలనీలో రూ. 3.77 కోట్లతో నూతనంగా నిర్మించిన 65 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని ఆయన తెలిపారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ఏ అభివృద్ధి పని కావాలన్నా చేస్తామన్నారురాజకీయాలు కాదు, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని హితవు పలికారు.

పోడు భూములు విషయంలో ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ఉన్నారు. ప్రతి జిల్లాకు సీఎం కేసీఆర్ స్వయంగా వచ్చి పోడు భూముల ఆదివాసీలకు పట్టాలు ఇస్తానని చెప్పారు. ఆ రోజు కోసం అందరం ఎదురు చూద్దామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ మలోతు కవిత, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

జంటహత్యలపై రంగంలోకి క్లూస్ టీమ్స్

ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శ్వేతారెడ్డి

కామారెడ్డి,జూన్26(ఆర్ఎన్ఎ): జిల్లా కేంద్రానికి సమీపంలో గల గుమస్తా కాలనీ వద్ద జంట హత్యలు కలకలం సృష్టించాయి. గుమస్తా కాలనీలో ఉంటున్న కొయ్యల లక్ష్మయ్య, ఆర్ఎంపీ వైద్యుడు వడ్ల సుధాకర్ దారుణ హత్యకు గురయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన లక్ష్మయ్య ఆరోగ్యం బాగలేక నెల రోజులుగా తన చెల్లెలు సుజాత వద్ద ఉంటున్నాడు. లక్ష్మయ్యకు ఆర్ఎంపీ వైద్యుడు సుధాకర్ వైద్యం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహ బంధం బలపడింది. గురువారం రాత్రి ఇద్దరు కలిసి చుక్కపూర్‌లో ఒకరికి చికిత్స చేయడానికి కలిసి వెళ్లారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఒక చోట కూర్చుని మద్యం సేవిస్తుండగా వీరిపై దాడి జరిగినట్లు తెలిపారు. లక్ష్మయ్యను విచక్షణ రహితంగా నరికి చంపగా.. సుధాకర్ పారిపోయే ప్రయత్నం చేస్తుండగా వెంటపడి మరీ కొట్టి చంపినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు తమకు ఎవరు శత్రువులు లేరని, ఎవరో కావాలనే చంపినట్లు సుధాకర్ భార్య స్వప్న తెలిపింది.సంఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ శ్వేతారెడ్డి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. డీఎస్పీ లక్ష్మీనారాయణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. మృతుడు సుధాకర్ కు భార్య స్వప్న, ఐదు సంవత్సరాల కొడుకు సుమిత్, ఎనిమిది సంవత్సరాల పాప సంజన ఉన్నారు. మరో మృతుడు లక్ష్మయ్యకు భార్య వెంకటమ్మ కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

శ్రీవారి ఉచిత దర్శనానికి టోకెన్లు జారీ

-భారీగా క్యూకట్టిన భక్తులు

తిరుపతి,జూన్26(ఆర్ఎన్ఎ): లాక్ డౌన్ సడలింపుల తర్వాత తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య రోజు రోజు కీ పెరుగుతోంది. ఆన్‌లైన్‌లో 18వేల టికెట్లు జారీ చేయగా నాలుగు గంటల్లోనే అయి పోయాయి. ఈనెల 27న శ్రీవారి దర్శనం కోసం ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టికెట్లకు తిరుపతిలో టోకెన్లు జారీ చేస్తున్నారు. వీటి కోసం భక్తులు బారులు తీరారు. రోజుకు 6750 మంది భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పించాలని తితిదే నిర్ణయించింది. ఈమేరకు ఉచిత దర్శన టోకెన్ల జారీని తితిదే శుక్రవారం ఉదయం ప్రారంభించి ంది. స్వామివారిని దర్శించుకోవడానికి సర్వదర్శనం ఉచిత టోకెన్ల జారీ తిరు పతిలోని మూడు కేంద్రాల్లో ప్రారంభ మైం ది. తిరుపతిలోని విష్ణునివాసంలో 8 కౌంట ర్లు, శ్రీనివాసంలో 6